RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



20 మే 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:301

# "ఇందిర సౌర గిరి జల వికాసం"

## పథకానికి సంబంధించి "నల్లమల డిక్లరేషన్" ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వార్తా 2 లో



# కాళేశ్వరాన్ని అద్భుతమైన

## అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి బండి సంజయ్ కుమార్







**భూపాలపల్లి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకున్న బండి సంజయ్ కుమార్ దంపతులు

ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూకుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు.

సోమవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు.

సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

ప్రజాబలం

20 మే 2025 మంగళవారం

# బహుప్రయోజితాలు.. తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తా డు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్ధమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కత్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కత్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్ధేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్దతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా ఆవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయంలో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్భైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను ‘పాలినేటర్స్’ అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# “ఇందిర సౌర గిరి జల వికాసం”

తెలంగాణలోని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే సరికొత్త పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 2,30,735 మంది గిరిజన రైతులకు 6.69 లక్షల ఎకరాలకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించే “ఇందిర సౌర గిరి జల వికాసం” పథకానికి సంబంధించి “నల్లమల డిక్లరేషన్” ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి మంత్రివర్గ సహచరులతో కలిసి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులతో కలిసి నల్లమల డిక్లరేషన్‌ను విడుదల చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “తెలంగాణను దేశానికే ఆదర్శంగా, నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పదిహేడు నెలల్లో నిరూపించాం. ఇది సరిపోదు. ఇంకా ఎంతో ముందుకు వెళ్లాలి. అందుకు ప్రజలందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. డిక్లరేషన్‌లో ప్రకటించిన అంశాలను అమలు చేసి చూపిస్తాం.

ప్రతి రైతుకు సోలార్ పంపుసెట్టు ఇవ్వడం ద్వారా విద్యుత్ అవసరం లేకుండా స్వయంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అచ్చంపేటలో చేసిన తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చేయడానికి ప్రణాళికలు రూపొందించాలి.

నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రత్యేకమైన ప్రణాళికలు రచించాలి. ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేస్తుంది. ఈ ప్రాంతానికి సాగునీరు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. పోడు భూములకు హక్కులు కల్పించి పంట భూములుగా మార్చి గిరిజనులను ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించాం.

అచ్చంపేట నియోజకవర్గాన్ని, ఈ రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను స్థానిక రైతులు, గిరిజనులు ఇక్కడికి విచ్చేసిన వేలాది మంది రైతులు బాధ్యతగా తీసుకోండి. ప్రపంచానికే అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం.

ఈ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, కళాశాల వంటి పనులకు అధికారులు ప్రణాళికలు రూపొందించిన తర్వాత వాటిపై అవసరమైన నిర్ణయాలు తీసుకుంటా.

ఈ ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. రుణమాఫీ, బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, 200 యూనిట్ల లోపు గృహ వినియోగంలో ఉచిత విద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా సన్న బియ్యం అందిస్తున్నాం...” అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రిమండలి సభ్యులు, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న రేవంత్‌రెడ్డి





ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుటుంబ సమేతంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు ముఖ్యమంత్రి కి పూర్ణకుంభ స్వాగతం పలికారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కలిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ దుద్దిళ్ల శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , జూపల్లి కృష్ణారావు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క లోక్‌సభ సభ్యులు మల్లు రవి , ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వచ్చే వంద రోజుల్లో రైతులందరికీ సోలార్ విద్యుత్ పంపుసెట్లను అమర్చాలి

సోలార్ విద్యుత్ ఆధారిత వ్యవసాయం చేసే నియోజకవర్గంగా అచ్చంపేటను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రోబోయే వంద రోజుల్లో ఈ నియోజకవర్గంలో రైతులందరికీ వంద శాతం సబ్సిడీతో సోలార్ విద్యుత్ పంపుసెట్లను అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఇందిర సౌర గిరి జల వికాసం” పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే స్ప్రింక్లర్ డ్రిప్‌ను స్విచ్ ఆన్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక పథక ఉద్దేశాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు , ధనసరి సీతక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ , ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారు.

దేశానికే ఒక మాడల్‌గా, గిరిజన రైతుల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి 29 మంది పోడు భూముల రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, కీలక విషయాలను చెప్పారు. అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

నియోజకవర్గంలో వచ్చే వంద రోజుల్లో రైతులందరికీ సోలార్ విద్యుత్ పంపుసెట్లను అమర్చాలి.

ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్‌ను వ్యవసాయానికి, గృహావసరాలకు వినియోగించగా కొంత మిగులు ఉండేలా, ఆ మిగులు విద్యుత్‌ను ప్రభుత్వ గ్రిడ్‌కు అనుసంధానం చేసే విధంగా ఉండే ప్యానెల్స్ ఏర్పాటు చేయాలి.

మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా నెలకు 3 నుంచి 5 వేల రూపాయల మేరకు ఆదాయం లభించాలి.

ఈ గ్రామంలో ప్రారంభించిన ఈ పథకం నియోజకవర్గం మొత్తంలో విస్తరించడంతో పాటు ఈ పథకంపై లబ్ధిదారులకు అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి.

ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలి. వచ్చే సంవత్సరం ఇదే రోజు మరోసారి పర్యటించి ఇక్కడ ప్రారంభించిన ఇందిర సౌర గిరి జల వికాసం పురోగతిని పరిశీలిస్తా.

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో భూమి లేని చెంచుల విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించి పది రోజుల్లోగా అందరికీ ఇండ్లు కేటాయిస్తాం.

ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి , పోరిక బలరాం నాయక్ , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 19, కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివప్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు–మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక– ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

## కమ్మ నేతలు కామ్...

విజయవాడ, మే 19 వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు.

# ఇందిరా గాంధీని పార్టీ నుండి బహిష్కరించిన బ్రహ్మానందరెడ్డి

భారత దేశ రాజకీయాలను ఒంటి చేత్తో కొంతకాలం శాసించిన ఇందిరా గాంధీని స్వంత పార్టీ కాంగ్రెస్ నుండి బహిష్కరించింది ఎవరో తెలుసా? ఆయన అపార రాజకీయ అనుభవం కలిగిన నాటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒక తెలుగువారు కావడం విశేషం. ఆయనే రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిన దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి గుంటూరుకు చెందిన కాకలు తీరిన నాయకుడు కాసు బ్రహ్మానందరెడ్డి. ఆనాటి కాంగ్రెస్ పెటెంట్ సింబల్ అయిన ఆవుదూడ గుర్తు కనుమరుగు అయి, నిట్టనిలువునా రెండుగా చీలిన కాంగ్రెస్ చీలి పోయిన ఈ సంఘటన గురించి తెలుసు కోవాలంటే నాలుగు, అయిదు దశాబ్దాల క్రితం నాటికి వెళ్లాల్సిందే.. స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరాగాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగి, అలా ఎన్నికైన అతి కొద్ది మంది అధ్యక్షులలో ఆయన ఒకరు. దాంతో 1978 జనవరి 1న ఇందిరను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అప్పటి అధ్యక్షుడు కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అలా ఒక వర్గానికి ఇందిరాగాంధీ నాయకత్వం వహించగా, మరో వర్గానికి కాసు సారథ్యం వహించాడు. "ఇందిరా కాంగ్రెస్" కు పోటీగా ఆయన నేతృత్వంలోని పార్టీ ఆయన పేరుతోనే "రెడ్డి కాంగ్రెస్" గా రూపాంతరం చెందింది. కాసు బ్రహ్మానందరెడ్డి (జూలై 28, 1909 – మే 20, 1994) బ్రహ్మానందరెడ్డి 1909 జూలై 28 న గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన తూబాడు గ్రామంలో జన్మించారు. పన్నెండటవ ఏట విజయవాడ కాంగ్రెసు సదస్సుకు విచ్చేసిన మహాత్మా గాంధీని సందర్శించారు. గాంధీజీ బోధనలో ప్రభావితుడై జీవితాంతం గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సాహచర్యం, బోధనలు అతనిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపాయి. లా ప్రాక్టీసును పక్కనబెట్టి బ్రిటిషు వారిపై పోరాటానికి నడుం బిగించి, పలు మార్లుపోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1942లో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, గుంటూరు జిల్లాకు చెందిన తల పండిన రాజకీయ దురంధరుడు కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రి పదవులతో పాటు అనేక పార్టీ పదవులను నిర్వహించారు. జిల్లాబోర్డు సభ్యునిగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించి, మొదటి సారిగా 1946 లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్నాడు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సీపీఐ అభ్యర్థి కోలా సుబ్బారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఫిరంగిపురం నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1952నుండి 1956 వరకు రాష్ట్ర కాంగ్రెసు కమిటికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులంతా ఆంధ్రప్రదేశ్ లోనూ సభ్యులుగా కొనసాగారు. ఆ విధంగా బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడై, నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో పురపాలన శాఖ మంత్రిగా, దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ, ఆర్థిక శాఖలు నిర్వహించారు. 1964 ఫిబ్రవరి 29 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఉవ్వెత్తున ఎగసిన అప్పటి తెలంగాణ ఉద్యమం కారణంగా కాసు... 1971 సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. పీవీ నరసింహారావు సీఎం అయ్యారు. అలా కాసు, కేంద్రమంత్రి వర్గంలో 1974 వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టి, కమ్యూనికేషన్, హోం, పరిశ్రమల శాఖలను నిర్వహించాడు.1978 లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఫలితంగా రెడ్డి కాంగ్రెసును 1980 లో ఇందిరా కాంగ్రెసులో విలీనం చేశారు. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ పనులు కాసు హయాంలోనే పూర్తయ్యాయి. సాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నాగార్జున సాగర్ మొదటిదశ పూర్తి కాగానే, 1966 ఫిబ్రవరి ఆగస్టు 3న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత వరదాయిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన క్లియరెన్సుల మంజూరు, నిధులు సమకూర్చడానికి కాసు బ్రహ్మానంద రెడ్డి కృషి చేసారు. పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. అప్పట్లో ఎల్.ఐ.సి.నుంచి పది కోట్ల రూపాయల రుణాన్ని తీసుకుని బలహీనవర్గాల వారికి ఇళ్లు నిర్మించారు. ఆయన హయాంలో పంచాయతీ చట్టం అమలులోకి తెచ్చారు.

# ఆంధ్రులకు గర్వకారణం

టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండోయేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరు, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకమారు ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్కచేయని ఆంధ్రనాయకులలో మొదటివారు ప్రకాశం.1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చాడు. అతని సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. శ్రీయుతులు ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో పూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదే కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగాడమ్మ. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల సంక్షేమార్థమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితుడయ్యాడు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమదశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి. ఆంధ్రజాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నెల 20వ తేదీన దివంగతు లయ్యారు.

# హద్దులు మీరిన సోదరప్రేమ

ఓవైపు మిత్రదేశం, మరో వైపు సోదరదేశం. ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలనే మీమాంస ఎదురైతేసాధారణంగా సోదర దేశానికే ఓటు వేయడం కద్దు. ప్రస్తుతం టర్కీ చేస్తున్నదదే. 'పాకిస్తాన్ నా రెండో ఇల్లు, పాక్ ప్రజలు నా సోదరులు' అంటూ సందర్భం వచ్చిన ప్రతిసారీ తన ప్రేమాభిమానాలను చాటుకునే ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ భారత్ తో నెలకొన్న ప్రస్తుత సంక్షోభ సమయంలో పాకిస్తాన్ వైపే నిలబడటంలో ఆశ్చర్యమేముంది? ఆయన మాటల్లో చెప్పాలంటే భారత్ తమకు మిత్రదేశమైతే, పాకిస్తాన్ సోదరదేశం. భారత్–పాక్ సంక్షోభంలో పశ్చిమాసియాలో ఏ దేశమూ పాకిస్తాన్ వైపు కన్నెత్తి చూడకపోగా, ఒక్క టర్కీ మాత్రమే ఆ దేశంతో అంటకాగడానికి కారణాలు అనేకం. ఇందులో ప్రధానమైనవి దౌత్య, వాణిజ్య సంబంధాలు. భారత్, టర్కీల మధ్య దౌత్య సంబంధాలు 1948లోనే మొదలైనా, ఇన్నేళ్లలో ఇరు దేశాల మధ్య సాన్నిహిత్యం పెరగకపోగా వాణిజ్య బంధం కూడా అంతంతమాత్రంగానే ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో టర్కీ అమెరికా పంచన చేరగా, భారత్ మాత్రం అలీన విధానాన్నే నమ్ముకుంది. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ టర్కీలో పర్యటించాక, ఇరు దేశాల మధ్య సంబంధాలు కాస్త బలోపేతమైనా, సాన్నిహిత్యం మాత్రం పెరగలేదు. ఎనిమిదేళ్ల క్రితం టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ భారత్ లో పర్యటించిన దరిమిలా, 2019లో ప్రధాని మోడీ టర్కీ పర్యటనకు సిద్ధమయ్యారు. కానీ, ఐక్యరాజ్య సమితిలో ఎర్డోగాన్ ప్రసంగం భారత్ కు వ్యతిరేకంగా ఉండటంతో మోడీ తన ఆలోచనను విరమించుకున్నారు. రెండేళ్ల క్రితం భారీ భూకంపం టర్కీని కుదిపివేసిన సమయంలో భారత్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి 'ఆపరేషన్ దోస్త్' పేరిట ఆ దేశంలో సహాయ, పునరావాస కార్యక్రమాలకు చేయూతనిచ్చింది.ఇందుకు భారత్ లో అప్పటి టర్కీ రాయబారి హర్షం వ్యక్తం చేస్తూ ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలను ఈ ఆపరేషన్ ప్రతిబింబించిందని, స్నేహితులు ఒకరికొకరు సాయం చేసుకోవడం రివాజేనని వ్యాఖ్యానించారు. కానీ రెండింటిలో ఒకదానిని ఎంచుకోవలసి వస్తే మాత్రం టర్కీ ఓటు పాకిస్తాన్ కే. ఎందుకంటే, ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య బంధాలు ఏళ్లతరబడి పెనవేసుకుపోయాయి. ముఖ్యంగా టర్కీనుంచి పాకిస్తాన్ భారీయెత్తున ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఐదేళ్ల క్రితం 1.5 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోలుకు పాక్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే ఏడాది మరో 30 యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా ఒప్పందం ఖరారైనా, అమెరికా జోక్యంతో నిలిచిపోయింది. ఇక గతంలో పాకిస్తాన్ కుటర్కీ ఫాల్కన్ జెట్ విమానాలు, క్రూయిజ్ క్షిపణులను విక్రయించడంతోపాటు అగస్టా 90 జలాంతర్గాముల ఆధునీకరణలో చేయూత అందిస్తోంది. మరోవైపు ఈ రెండు దేశాలూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ లో సభ్య దేశాలు కావడంతో మతపరంగానూ రెండింటిమధ్య విడదీయరాని బంధం పెనవేసుకుంది. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ సహజంగా భారత్ వ్యతిరేకి. అంతర్జాతీయ వేదికలపై ఆయన కశ్మీర్ విషయంలో దాయాది దేశాన్ని వెనకేసుకు రావడం తెలిసిన విషయమే. తాజా సంక్షోభంలో ఆయన పహల్గాం సంఘటనను ఖండించకపోగా, పాక్ వాదనకే వత్తాసు పలికారు. పాక్ పై భారత్ దాడి చేస్తుందని గ్రహించిన వెంటనే తమ యుద్ధ నౌకను కరాచీ పోర్టుకు పంపడంతోపాటు ఆయుధ సామగ్రిని విమానంలో పాక్ కు చేరవేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టర్కీ పంపిన డ్రోన్లనే పాకిస్తాన్ ప్రయోగించినట్లు భారత సైన్యం ధ్రువీకరించింది కూడా. యుద్ధ సమయంలో సోదరదేశానికి అండగా నిలబడటంలో తప్పు లేదు గానీ, ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తున్న పాకిస్తాన్ వంటి దేశాన్ని వెనకేసుకురావడం ముమ్మాటికీ సహించరాని విషయం. ఇందుకు ప్రతిగా భారత్ ఆ దేశంతో వాణిజ్య బంధాన్ని తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించడం ఎంతైనా సముచితం. ప్రభుత్వానికి మద్దతుగా వ్యాపార, వాణిజ్య, విమానయాన సంస్థలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి, 'బ్యాన్ టర్కీ' పేరిట ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువుల విక్రయానికి నిరాకరించడం విశేషం. పర్యాటకం ప్రధాన వనరైన టర్కీకి భారత పర్యాటకుల ద్వారా అధికాదాయం సమకూరుతోంది. గత ఏడాది టర్కీకి వెళ్లిన భారత పర్యాటకుల సంఖ్య మూడు లక్షల పైచిలుకే. ఉగ్రవాదానికి ఊతమిచ్చే ఏ దేశానికైనా దీటుగా జవాబివ్వాలన్న భారత నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. ఇలాంటి సమయంలో టర్కీకి ప్రత్యామ్నాయంగా మధ్యధరా సముద్ర ప్రాంతంలో గ్రీస్, సైప్రస్ దేశాలతో దౌత్య, వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా భారత్ ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

# ఎయిడ్స్ టీకా అందని ద్రాక్షేనా?

ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో–డెఫిసియన్సీ సిండ్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్ఐవి-ఏయిడ్స్కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది. హెచ్ఐవి–ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీడిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి–ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి.నేడు హెచ్ఐవి సోకిన వారికి ఆంటీ–రిట్రో వైరల్ థెరపీ అందుబాటు లో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం లేదా ప్రపంచ హెచ్ఐవి టీకా అవగాహన దినం పాటించుట ఆనవాయితీగా మారింది. 18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది. నేటికీ హెచ్ఐవి–ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్షియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి. అయినప్పటికీ ఎంఆర్ఎన్ఏ, బిఎన్ఏబిఎస్, మొసాయిక్, విఆర్సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్ధతుల ద్వారా హెచ్ఐవి-ఏయిడ్స్ ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్ఐవి-ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపు మాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి–ఏయిడ్స్కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది. నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాళుగా నిలుస్తున్న హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్ఐవి–ఏయిడ్స్ మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

## కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు.

# పుత్రోత్సాహంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న ఎమ్మెల్సీ కవిత కుమారుడు ఆదిత్యా



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుత్రోత్సవం వ్యక్తపర్చారు. ఎమ్మెల్సీ కవిత పెద్ద కుమారుడు ఆదిత్యా అమెరికాలోని ఓక్ ఫారెస్ట్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యురేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, అనీల్ కుమార్ దంపతులు హాజరయ్యారు.

గ్రాడ్యురేషన్ కు సంబంధించిన ఫోటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి ఎమ్మెల్సీ కవిత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ఆదిత్యా, నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంత గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు" అని ఎక్స్ లో పేర్కొన్నారు. ఒక తల్లిగా ఎంతో గర్వపడుతున్నానని సంతోషం వ్యక్తం చేశారు.కాగా, ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఏడు రోజుల పాటు అమెరికా పర్యటనకు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ నెల 23వ తేదీన ఎమ్మెల్సీ కవిత తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

## అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ కు దిక్కు లేకుండా పోయింది. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారు



అర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప, అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదు పైన పటారం లోన లోటారం.. డిక్లరేషన్ల పేరిట డంబాచారం..

మాజీ మంత్రి హరీష్ రావు..

తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే రేవంత్ రెడ్డి, తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నడు.

ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా?

ఎప్పటి లాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదు.

ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదు.

అలవాటైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడు.

తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నడు.

అవును రేవంత్ రెడ్డి గారూ..

మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారు..

రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్న రైతులు..

కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్న రైతులు..

వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటున్న రైతులు

మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారు.

మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు..

కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు..

మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు..

పదే పదే గుర్తు చేసుకుంటున్నారు.

విద్యాభరోసా కింద ఇస్తామన్న 5లక్షల కార్డు కోసం విద్యార్థులు%

%ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నా రాని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారు.

ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు..

డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు..

తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నరు.

రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడు.

ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటున్నారని తుపాకి రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడు.

దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటున్న పెట్టుబడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉంది.

అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు.

ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుంది.

గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు.

పైగా నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు.

రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయి.

## మద్యం స్కామ్ అరెస్ట్ లు ఎవరు...

నెల్లూరు, మే 19 ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే

# అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ ఇలాంటి వాటిపై కూడా పెట్టండి.



**చార్మినార్ ప్రజాబలం ప్రతినిధి** అంబులెన్స్ లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైర్ ఇంజన్ లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదంలో ప్రాణ నష్టం తగ్గేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఫైర్ బ్రిగేడ్ కు సరైన మాస్కులు లేకపోవడంలో వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను కాపాడలేకపోయారన్నారు. అందాలపోటీల మీద పెట్టిన శ్రద్ధ, ఇలాంటి మౌలిక సదుపాయల కల్పనపై పెడితే బాగుంటుందన్నారు. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17 మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరం అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ

నిన్నటి గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాద సంఘటన హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరం

గుల్జార్ హౌస్ గురించి తెలియని వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో ఎవరూ లేరు.

125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలోని 17 మంది చనిపోవడం మనసున్న ప్రతీ ఒక్కరిని కలిచివేసింది.

బాధిత కుటుంబసభ్యులు ఎవరినీ నిందించడం లేదు. కాని వారు కొన్ని విషయాలు చెప్పారు.

ఫైర్ బ్రిగేడు నీళ్లు లేకుండా వచ్చింది. ఫైర్ బ్రిగేడ్ వాళ్లు సరైన మాస్కులు లేకుండా రావడంతో లోపలికి వెళ్లలేకపోయారు.

అంబులెన్స్ లలో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడం దారుణం.

ఈ కనీస సదుపాయలు ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ లో ఉంటే కొన్ని ప్రాణాలు బతికేవని బాధిత కుటుంబ సభ్యులు అంటున్నారు.

అగ్నిప్రమాదం జరగగానే స్థానికులైన హిందువులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో వచ్చి మమ్మల్ని కాపాడారని చెప్పారు.

మాకు జరిగిన నష్టం రాబోయే రోజుల్లో ఎవరికీ జరగకూడదని కోరుకుంటున్నారు.

భవిష్యత్తులో ఎవరు చనిపోకుండా చూడమని కోరారు.

నేను రాజకీయం చేయడానికి రాలేదు. ఎవరినీ విమర్శించడం లేదు. కాని ఎండాకాలం వచ్చిందంటే మున్సిపల్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యల మీద రివ్యూ సమావేశం పెట్టుకోవాలి.

పాతబస్తీ అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రదేశం ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ లు రావడానికి కూడా వీలుకాలేదు.

అధికారులకు నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలి. తరుచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. ఇవేవి జరగలేదు. ఇది మంచిది కాదు.

అంబులెన్స్ లు వచ్చినయి కాని అందులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడంతోనే ఎక్కువ ప్రాణ నష్టం జరిగింది. ఎనిమిది మంది చిన్నారులు తమ కళ్లముందే చనిపోయారని చెపుతున్నారు.

ప్రాణాలు పోయిన తర్వాత నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా చూడండి.

అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ ఇలాంటి వాటిపై కూడా పెట్టండి. అందాల పోటీలపై పెట్టే ఖర్చు ఇలాంటి సందర్భాల్లో ఉండాల్సిన మౌలిక సదుపాయలపై పెట్టండి.

సిఎం రేవంత్ రెడ్డి దగ్గరనే హెూం,మున్సిపల్ శాఖలు ఉన్నాయి. సంఘటన స్థలం దగ్గరికి రేవంత్ రెడ్డి వస్తే బాగుండేది.

ఐదు లక్షల నష్టపరిహారం సరిపోదు. ఇంటికి, వ్యాపారానికి తీవ్ర నష్టం జరిగింది.

125 సంవత్సరాల నుంచి హైదరాబాద్ లో ఉంటున్న అగర్వాల్ కుటుంబం మళ్లీ తమ



వ్యాపారం ప్రారంభించుకోవడానికి ప్రభుత్వం సహకరించాలి.

25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

బీఆర్ఎస్ తరుపున కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తాము.

రాజకీయం చేయడానికి రాలేదు. ఇలాంటి కడుపు కోత ఇంకెవరికి రాకూడదని వచ్చాను.

ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలని కోరుతున్నాను

## దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్

విజయవాడ మే 19 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొలిసారి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రకృతికి ఎలాంటి హాని చేయకూడదని భావించిన చంద్రబాబు సర్కార్.. చెట్లను తొలగించి.. వాటిని మళ్లీ ఇతర ప్రాంతాల్లో నాటుతోంది. దీనివల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని భావిస్తోంది. అమరావతిని హరిత నగరంగా మార్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ–జనసేన–బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్దతిని చేపడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది.సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు.ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

## అమెరికాకు మాజీ మంత్రి...

హైదరాబాద్, మే 19గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నాని.. గత నెలలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అయితే, ఆయన మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. గత నెలలో ముంబైలో ఆయనకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వైద్యుల సలహా మేరకు అమెరికాలో చికిత్స పొందనున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన అమెరికాకు బయలుదేరనున్నారు.గుండె సంబంధితన సమస్యతో బాధపడుతోన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేత కొడాలి నాని త్వరలో అమెరికా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. గత నెల మొదటివారంలో కొడాలి నాని గుండెకు ముంబయిలో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు తెలిపారు.సర్జరీ అనంతరం కొడాలి నాని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి.. ముంబయిలోనే నెల రోజుల పాటు ఉన్నారు. నుంచి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ముఖ్యమైన వాళ్లను మాత్రమే కలుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అమెరికా వెళ్లడానికి సిద్ధమయ్యారు.

# మిర్చి మాటున గంజాయి...

ఒంగోలు, మే 19,ప్రకాశం జిల్లాలో మిర్చి పంటల మాటున గంజాయి సాగు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పుల్లలచెరువు మండలం అయ్యవారిపల్లెలో ఓ వ్యక్తి తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఈ విషయం తెలిసి పోలీసులు దాడులు చేయగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే అదే గ్రామంలో మరో వ్యక్తి వద్ద కూడా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు త్రిపురాంతకం మండలం మేడిపిలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని అరెస్ట్ చేసి 1.5 కిలోలకు పైగా గంజాయి, 2 వాహనాలు, ఫోన్లు పట్టుకున్నారుఅది ఒక మిర్చి తోట. పైకి చూడగానే అలాగే కనిపిస్తుంది. కానీ ఆ మిర్చి తోట లోపలికి వెళ్తేనే అసలు సంగతి తెలుస్తుంది. ఎందుకంటే ఆ మిర్చి తోటను పండించే వ్యక్తి రైతు ముసుగులో ఉన్న ఓ గంజాయి వ్యాపారి. మిర్చి పంటను పండించే నెపంతో.. ఎవరికీ తెలియకుండా చెట్ల మధ్యలో గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. అయితే ఈ విషయం కాస్తా ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ మిర్చి తోటలో గాలింపు చేపట్టి గంజాయి మొక్కలను గుర్తించారు. గంజాయి సాగు విషయం బయటికి రావడంతో దాన్ని పండిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారుప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పోలుబోయిన చిన్న సుబ్బారావు అనే రైతు మిరప తోట పెంచుతున్నాడు. అయితే అందులో ఎవరికీ తెలియకుండా 5 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అయితే ఈ గంజాయి సాగు బయటికి రావడానికి మరో సంఘటన జరిగింది. అదే అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఈపూరి గురవయ్య అనే వ్యక్తి వద్ద 150 గ్రాముల గంజాయి ఉండగా.. స్వయంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారణ జరిపిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా.. అసలు విషయం చెప్పేశాడు. పోలుబోయిన చిన్న సుబ్బారావు తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.మరో సంఘటనలో త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. మలై పోగు సాగర్ బాబు వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని.. మాట చిన్న చంద్రయ్య వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని.. యద్దనపూడి హైజాక్ వద్ద నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన మొత్తం గంజాయి 1.50 కిలోలకు పైగానే ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మరోవైపు.. ఈ గంజాయి దాడుల్లో నిందితులకు చెందిన 2 ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ గంజాయి నిందితులను పట్టుకునేందుకు చేసిన దాడుల్లో పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు. తాజాగా మిర్చి పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితులు దొరకడంతో.. ఎక్సైజ్ శాఖ నిఘా పెంచి.. అన్ని పంటల్లో తనిఖీలు చేయనుంది.

# బీజేపీకి దగ్గర అయ్యేపనిలో జగన్

గుంటూరు, మే 19 వై నాట్ 175 అన్న భారీ ధీమాతో బరిలోకి దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. భారీ విజయాన్ని ఊహించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమి తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఓటమి నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో అధినేత వైఫల్యాలను, నిర్ణయాలను సైతం తప్పుపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పరాజయంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఒకరు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తప్పు చేసి ఉండకపోతే ఈరోజు అధికారంలో కొనసాగే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఇదే విషయం అధినేత జగన్మోహన్ రెడ్డికి సైతం చెబుతాం అంటున్నారు.వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. అటువంటి నేతల్లో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. ఆయన మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపితో కలిసి వెళ్లకుండా తప్పు చేసినట్లు చెప్పుకొచ్చారు. బిజెపితో ఎందుకు వెళ్ళకూడదు అని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు. బిజెపితో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లుగా పాము రాజకీయంగా సహకరించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాజ్యసభలో అన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. అటువంటి వారితో స్నేహం చేయవచ్చని కూడా చెప్పుకున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. చంద్రబాబుపై కేంద్ర పెద్దలకు నమ్మకం లేదని కూడా తేల్చేశారు.అయితే బిజెపి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మారడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో కీలక అరెస్టులు జరుగుతున్నాయి. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 3500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దీని నుంచి బయటపడేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జపం అందుకుందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ అవుతోంది. కేంద్రంలో టిడిపికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. దానికి చెక్ చెప్పాలంటే టిడిపికి ప్రత్యామ్నాయంగా తాము రెడీగా ఉన్నామన్న సంకేతాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి కోసం ఎదురు చూస్తూనే ఉంటుందని ఒక సంకేతం పంపించారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. అయితే ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల జరిగిన జాతీయ పరిణామాల దృష్ట్యా మోదీ వేవ్ పెరిగింది. పాకిస్తాన్తో భారత్ యుద్ధం నేపథ్యంలో.. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారు. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదు. కాంగ్రెస్ పార్టీ సైతం బలం పెంచుకునే పరిస్థితిలో లేదు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన స్టాండ్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. మోడీ తప్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించే వారు లేరని ఆ పార్టీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఇప్పటికిప్పుడు స్నేహం కుదరకపోయినా.. భవిష్యత్తులో మాత్రం తాము ఒకరు ఉన్నామని చెప్పేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కొత్త ఎత్తుగడ వేసింది అన్న అనుమానాలు ఉన్నాయి. మరి అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

# మెగా డీఎస్సీ వేళ ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం..

# పలు ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా!

విజయవాడ, మే 19,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు గత గురువారం అర్ధరాత్రితో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. అత్యధికంగా దరఖాస్తులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వచ్చాయి. ఈ జిల్లాలో 39,997 మంది దరఖాస్తు చేశారు. ఇక అత్యల్పంగా కడప జిల్లా నుంచి వచ్చాయి. కేవలం 15,812 మంది మాత్రమే ఈ జిల్లాలో దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన రాత పరీక్షలు జూన్ 6 నుంచి జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు పరీక్షల తేదీలు వాయిదా పడ్డాయి. జూన్ 6 నుంచి 26 మధ్య వేర్వేరు తేదీల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ల నియామక పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. అయితే ఈ పరీక్షలు రాసే వారిలో కూడా కొందరు డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. అంతేకాకుండా అన్ని పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల ఎంపిక పరంగానూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా ఏపీపీఎస్సీ ఆయా పరీక్షలను వాయిదా వేసింది. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రాజా బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీ పరీక్షలకు మే 30 నుంచి హాల్‌టికెట్లను జారీ చేయనుంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదలకానుంది.

నాన్ లోకల్ కోటా కింద భారీగా దరఖాస్తులు

ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 16, 347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే.. ఈ పోస్టుల కోసం ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా పోటీ పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి వేలాది మంది అప్లై చేసుకున్నారు. నాన్ లోకల్ కోటా కింద వీరు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.టీచర్ జాబ్ సాధించేందుకు.. ఏపీ డీఎస్సీకి తెలంగాణ అభ్యర్థులు కూడా పోటీపడుతున్నారు. కూటమి ప్రభుత్వం 16 వేల 347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి 3.35 లక్షల మంది అప్లై చేసుకున్నారు. వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 7 వేల 159 మంది ఉన్నారు. ఇందులో తెలంగాణ అభ్యర్థులే దాదాపు 7 వేల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ మెగా డీఎస్సీకి సంబంధించి నాన్ లోకల్ కోటా కింద 20 శాతం పోస్టులను కేటాయించారు. వాటికి ఏపీతోపాటు.. ఏ రాష్ట్రం వారైనా పోటీపడవచ్చు. అయితే.. టెన్త్‌లో సెకెండ్ లాంగ్వేజ్ తెలుగు తప్పనిసరిగా ఉండాలి. నాన్ లోకల్ కోటా పోస్టుల కోసం.. ఏపీ సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, గద్వాల, నారాయణపేట నుంచి ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.సరిహద్దు జిల్లాలే కాకుండా.. రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా అప్లై చేసుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో డీఎస్సీలో కొన్ని మార్కుల తేడాతో జాబ్ రానివారు.. ఏపీ డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఈ డీఎస్సీ పరీక్షలను జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణను అందించడం ద్వారా.. వారి విజయావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిక్షణలో భాగంగా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్, మాక్ టెస్టులు, ఇతర అవసరమైన వనరులను ఉచితంగా అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# బెంగళూరు లాయర్లతో జగన్ వరుస మీటింగ్స్

అనంతపురం, మే 19,వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారా? వరుస అరెస్టులతో కలవరపాడుకు గురవుతున్నారా? బెంగళూరులో న్యాయ నిపుణులతో సమావేశం అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రధాన నేతలంతా అరెస్టులు అవుతున్నారు. సీనియర్ నేతలు సైడ్ అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక జగన్మోహన్ రెడ్డి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.అయితే పార్టీకి ఈ పరిస్థితి వస్తుందని ముందే తెలుసు అని జగన్మోహన్ రెడ్డిచాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆయన ఊహించని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై ఫోకస్ పెడుతోంది కూటమి. ముఖ్యంగా అప్పటి అధికారులను సైతం వదలడం లేదు. అధికారులే సూత్రధారులు కావడంతో జగన్మోహన్ రెడ్డి కలవర పడుతున్నారు. రాజకీయ నేతల వద్ద ఏ సమాచారం ఉండదు. వారి నుంచి సేకరించినా ఏం జరగదు. కానీ అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న అధికారుల వాంగ్మూలం చాలా ఇబ్బందుల్లో పెడుతుంది. జగన్మోహన్ రెడ్డికి అది తెలియంది కాదు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలంతా కటకటాల పాలయ్యారు. తాజాగా ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి సైతం జైలుకు వెళ్లారు.అయితే జైలు పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎవరు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూడడం లేదు. ఒకరిద్దరు నాయకులు వస్తున్నా వారు తమకెందుకులే అన్నట్టు ఇన్వాల్వ్ కావడం లేదు. ముఖ్యంగా రాయలసీమలోని జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు, సొంత సామాజిక వర్గ నేతలు మాత్రమే ఆయన వెంట ఉన్నారు. అంతెందుకు తాజా మాజీ మంత్రులు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖం చూడడం లేదు. ప్రస్తుతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుదాం. అలాగని యాక్టివ్ గా ఉండొద్దు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్ణయం తీసుకుందాం. అన్న నిర్ణయానికి వచ్చారు చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే పార్టీలో ఈ పరిస్థితి చూస్తున్న జగన్మోహన్ రెడ్డి కలవరపాటుకు గురవుతున్నారు. ఇబ్బంది ఉంటుందని గుర్తించామని.. కానీ అంచనాలకు మించి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి.ప్రస్తుతం బెంగళూరులోనేఎక్కువగా గడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పాటు న్యాయవాదులతో భేటీ అవుతున్నారు. కేసులకు గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బయటకు ఎలా తెచ్చేది అన్న వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు మద్యం కుంభకోణం లో నిందితులంతా జైల్లోనే ఉన్నారు. అందులో ఏ ఒక్కరు అప్రూవర్ గా మారిన ఇబ్బందులు వస్తాయని తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా న్యాయ నిపుణులతో వరుసగా భేటీలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

# రైతుల పక్షాన ప్రశ్నిస్తే విమర్శలు చేయడం సిగ్గుచేటు



,పెద్దపల్లి రైతుల పక్షాన ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడుకందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైతులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారని, రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గం లోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని,కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించ దంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారు లు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదల ను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. రై తులు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం చెందారు. ఈ సమావేశంలో రైతులు ఆసరి ఎర్రయ్య, గజే భాస్కర్ రెడ్డి, తీగల అశోక్ గౌడ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుఢచర్యానికి ట్రావెల్ విత్ జో

హైదరాబాద్, మే 19, హర్యానాలో పుట్టి పెరిగిన జ్యోతి మల్హోత్రా, సామాన్య కుటుంబంలో పుట్టింది. 2018లో 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల సంస్కృతి, ఆహారం, ప్రయాణఅనుభవాలను అద్భుతంగా తన ఫాలోవర్స్‌కు అందించింది. ఆమె మాటలతో మనసు కట్టివేసే గుణం, సరళమైన వీడియోలు లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించాయి. అయితే, ఎప్పుడైతే 2023లో పాకిస్తాన్‌లోఅడుగుపెట్టిందో..అప్పట్నుంచి ఆమె బుద్ధి గతి తప్పింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం పెంచుకుంది. అది కాస్తా శారీరక సంబంధం దాకా వెళ్లింది. వాడి మాయమాటల్లో పడి దేశద్రోహానికి ఒడిగట్టింది. వాట్సప్, ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజ్‌ల ద్వారా ద్వారా భారత సైనిక స్థావరాల సమీప రహదారులు, ఆయుధ నిల్వల వివరాలను డానిష్‌కు పంపిందీ దేశద్రోహి.ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉంది.జ్యోతి మల్హోత్రా. ఆమెకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. గతంలో పహల్గామ్‌లో కూడా జ్యోతి మల్హోత్రా పర్యటించింది.. అయితే.. పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక జ్యోతి మల్హోత్రా పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను జ్యోతి ఎలా చేరవేసింది..? ఈ నెట్ వర్క్‌లో ఎవరెవరు ఉన్నారు అన్న దానిపై పోలీసులు.. మొత్తం ఆరాతీస్తున్నారుజ్యోతి తన యూట్యూబ్ వీడియోలను గూఢచర్యకు ఉపయోగించిన తీరు చూస్తే షాక్ తినాల్సిందే. అంత పగడ్బందీగా మనదేశ రహస్యాలను శత్రువులకు అందించింది. సైనిక స్థావరాల దగ్గరి ప్రాంతాలను షూట్ చేసింది. లోకల్ వ్యక్తులకు ఆర్థికంగా లోబరుచుకుని.. ఫోటోలు, వీడియోలు సేకరించింది. ఈ వివరాలను కోడ్ భాషలో ఐఎస్ఐకి చేరవేసేది. ఆమె వీడియోలలోని కొన్ని వివరాలు, స్థలాల పేర్లు సైనిక స్థానాలను తెలియజేసేవిగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. 2024 చివరలో హర్యానా-పంజాబ్ సరిహద్దు వెంబడి సైనిక కదలికల గురించి సమాచారాన్ని జ్యోతి ఐఎస్‌కు పంపింది.ఇక్కడే జ్యోతి కదలికలపై మన నిఘా ఏజెన్సీలకు డౌటు వచ్చింది. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆమె ఫోన్ సంభాషణలు, ఎన్‌క్రిప్టెడ్ సందేశాలను పసిగట్టాయి. జ్యోతి వీడియోలలో సైనిక స్థావరాల దగ్గర రికార్డైన దృశ్యాలు ఉద్దేశపూర్వకమైనవేనని నిర్ధారించారు. ఈ స్పై నెట్‌వర్క్‌లో సంబంధమున్న మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి ఫోన్, ల్యాప్‌టాప్‌లలో ఐఎస్ఐ ఏజెంట్లతో సంభాషణలు, సైనిక స్థావరాల చిత్రాలు లభ్యమయ్యాయి. ఈ ఆధారాలతో ఆమెపై అధికార రహస్యాల చట్టం, జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదయ్యాయి.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

హైదరాబాద్, మే 19, రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే? తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ? దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం? రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా? అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.

# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మే 19 : దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముఖరంపుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలని అన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు.




రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు.జిల్లాలోని హుజురాబాద్,చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలని అన్నారు.భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నక్సల్స్ మూలాలపై దెబ్బ..

### మావోయిస్టుల రిక్రూట్‌మెంట్, సమాచారం, రవాణా, వనరులపై వేటు

### 10 ఏళ్లలో తగ్గిన నక్సలిజం

### నక్సల్స్ స్థావరాల్లో కేంద్ర బలగాల పాగా

### ప్రజలపై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం

### 126 నుంచి 6 జిల్లాలకు పరిమితమైన నక్సలిజం

గడిచిన పదేళ్లలో దేశంలో నక్సలిజం చాలా వరకు తగ్గిపోయిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు గుర్తుచేసింది. 'నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్' పేరుతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలతో నక్సల్స్ హింస 81?మేర తగ్గడమే కాకుండా.. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 126 నుంచి 6కు చేరినట్లు వెల్లడించింది. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేశాయని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చిన్నారులకు విద్య, యువతకు వృత్తి నైపుణ్యతలో శిక్షణ, రోడ్ల నిర్మాణం, 4జీ నెట్‌వర్క్‌తో సెల్‌ఫోన్ సౌకర్యం, పోలీస్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

గత నెల 21నుంచి ఈ నెల 11వరకు తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 16మంది మహిళా నక్సల్స్ సహా.. 31 మంది మావోయిస్టులు హతమయ్యారని, ఆ ప్రాంతంలో కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు వివరించింది. అదే సమయంలో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్లు, కమ్యూనికేషన్, రవాణా, వనరులపై దెబ్బ కొట్టినట్లు పేర్కొంది. ఆయా వివరాలను 'బ్రేకింగ్ రెడ్ గ్రిప్'పేరుతో శనివారం ఓ నివేదికను విడుదల చేసింది.

అందులోని కీలకాంశాలు..

2014లో 126 జిల్లాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా.. వాటి సంఖ్య 2018లో 90కి, 2021లో 70కి, 2024లో 38కి.. ప్రస్తుతం 12కి తగ్గింది. ఈ 12 జిల్లాల్లో ఆరింటిలో మాత్రం మావోయిజం తీవ్రంగా ఉంది. అవి.. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుకుమా, ఝార్ఖండ్‌లోని వెస్ట్ సింగ్‌భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి

గడిచిన పదేళ్లలో 8 వేల మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతం 18 వేల చ.కి.మీ. నుంచి 4,200 చ.కి.మీ.కు తగ్గింది.

2010-24 మధ్య నక్సల్స్ హింస 81?, నక్సల్స్ హింసలో మరణాలు 85?మేర తగ్గాయి

2014లో 330 పోలీ?సస్టేషన్ల పరిధిలో మావోయిస్టుల హింసపై కేసులు నమోదవ్వగా.. 2024లో ఆ సంఖ్య 104కు తగ్గింది. 2004-14 మధ్యకాలంలో 16,463 మావోయిస్టుల

హింస సంఘటనలు నమోదవ్వగా.. 2014-24 మధ్యకాలంలో 53? మేర తగ్గి.. 7,744కు చేరుకున్నాయి. మావోయిస్టుల కాల్పులు, మందుపాతరల కారణంగా 2004-14లో భద్రతాబలగాలకు చెందిన

1,851 మంది మరణించగా.. 2014-24లో ఆ సంఖ్య 509కి చేరింది.

నక్సల్స్ ప్రాంతాల్లో చేపట్టిన పథకాలు

భద్రత ఖర్చుల(ఎ?సఆర్‌ఈ) పథకం ద్వారా రూ.3,260 కోట్ల ఖర్చు

ప్రత్యేక కేంద్ర

సహాయిం(ఎ?ససీఏ)కు రూ.3,563 కోట్ల కేటాయింపు

ప్రత్యేక మౌలిక వసతుల(ఎ?సఐఎస్) పథకం ద్వారా రూ.1741 కోట్లతో 221 పటిష్ఠ పోలీసు స్టేషన్ల నిర్మాణం. గడిచిన 10 ఏళ్లలో మొత్తం 612 పోలీ?సస్టేషన్ల ఏర్పాటు. అంతకు ముందు వీటి సంఖ్య 59

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 17,589 కి.మీ.రహదారుల నిర్మాణం లక్ష్యంలో.. 14,618 కి.మీ. పూర్తి

4జీ సేవల కోసం 10,505 సెల్ టవర్ల ఏర్పాటు లక్ష్యంలో..

7,768 పూర్తి

35 జిల్లాల్లో 1,007 బ్యాంకులు, 937 ఏటీఎంలు, 5,731 పోస్టాఫీసుల ఏర్పాటు. ఈ జిల్లాల్లో 178 ఏకలవ్య మోడల్ స్కూళ్లు, 48 ఐటీఐలు, 61 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు

ఆదివాసీ యువతకు ప్రత్యేక శిక్షణనివ్వడం ద్వారా.. 1,143 మంది భద్రతా బలగాల్లో నియమితులయ్యారు

మావోయిస్టు ప్రాంతాల్లో 302 క్యాంపుల ఏర్పాటు.

20 మంది నక్సల్స్ అరెస్ట్ 8 లొంగిపోయిన 8 మంది ఆపరేషన్ కగార్ నేపథ్యంలో సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 20 మంది నక్సల్స్ పారిపోతూ వేర్వేరు చోట్ల చిక్కగా.. మరో 8 మంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. ములుగు ఎస్పీ శబరీష్ వివరాలు వెల్లడించారు. 'కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు వివిధ ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం అందింది. దీంతో పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాం. శుక్రవారం వెంకటాపురం పోలీ?సస్టేషన్ పరిధిలోని పాలెం ప్రాజెక్ట్ వద్ద ఆరుగురు మావోయిస్టులు, శనివారం ఉదయం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతం వద్ద ఏడుగురు మావోయిస్టులు, కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన పెట్రోలింగ్‌లో మరో ఏడుగురు పట్టుబడ్డారు. వీరి నుంచి తుపాకులు, గ్రనేడ్లు, మందుగుండు సామగ్రి, విప్లవ

సాహిత్యం పుస్తకాలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నాం. అలాగే సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది సభ్యులు లొంగిపోయారు. ప్రస్తుతం వీరికి రూ.25 వేల చొప్పున ఇస్తున్నాం.' అని ఎస్పీ వివరించారు.

## హైదరాబాద్ పేలుళ్లకు విజయనగరం లింక్

హైదరాబాద్, మే 19, హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్ర జరిగింది. ఈ విషయం తెలిసి.. తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ టీమ్ అలర్ట్ అయ్యింది. కుట్ర చేసిన వారిని కట్టడిచేసి పట్టుకుంది. నిందితులు విజయనగరానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారతెలంగాణ పోలీసుల స్పెషల్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర పన్నిన వారికి.. బిగ్ ట్విస్ట్ ఇచ్చారు మన పోలీసులు. పక్కా ప్లానింగ్‌తో బ్లాస్ట్ చేద్దామనుకున్న విజయనగరానికి చెందిన సిరాజ్, సమీర్ అనే ఇద్దరు నిందితుల్ని.. స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు.తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. సిరాజ్-సమీర్ కలసి హైదరాబాద్‌లో బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసి.. హైదరాబాద్‌లో డమ్మీ బ్లాస్ట్‌కు ప్లాన్ చేశారని బయటపడింది.

# సోషల్ మీడియా బాధ్యత తప్పుతోందా

దేశప్రజలను ఉద్దేశించి మోడీ చేసిన ప్రసంగం చాలా ప్రధానమైంది. మోదీ ఎన్నో అనుమానాలకు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించిందని, యావత్ భారత ప్రజలు మద్దతు పలికారని చెప్పుకొచ్చారు. 'ఉగ్రవాదులను తుదముట్టించేం దుకు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛని చ్చామన్నారు.మన సోదరీమణులు, మన కుమార్తెల నుదుటి నుంచి సిందూరం తొలగిస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికీ, ప్రతి ఉగ్రవాద సంస్థకూ తెలిసొచ్చిం ది' అని, 'ఉగ్రవాదం,- చర్చలు ఒకేసారి సా ధ్యం కావు. ఉగ్రవాదం, వాణిజ్యం కూడా ఒకేసారి సాధ్యం కావు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని కూడా ప్రకటించారు. ఇదంతా సరే.. ఇదే రోజు అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'భారత్ మ ధ్య యుద్ధాన్ని నేనే ఆపాను.పాకిస్థాన్‌ను కాళ్లబేరానికి రప్పించామని మనం అంటున్నాం. ఉగ్రమూకలను తుదముట్టించి తీరుతామంటున్నాం. పాక్ మాత్రం మనకంటే ముందే భారత్‌పై విజయం తనదేనని నిర్మొహమాటంగా ప్రకటించుకున్నది. కానీ పాకిస్థాన్‌లో మసూద్ అజర్, హాఫీజ్ సయీద్ వంటి ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని మోదీ అంటున్నారు. అయితే..ఇకముందు ఉగ్ర మూక లు దాడులకు తెగబడవా? వారి నుంచి భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. మే 12న జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల్లో 'లష్కర్ ఏ తోయిబా' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు మృతిచెందారు.ఈ దాడికి ముందు ఇదే నెల 8వ తేదీ రాత్రి సాంబా జిల్లా పరిధిలోని దేశ సరిహద్దు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు చొరబడేందుకు యత్నించారు. వారందరినీ భారత భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. చొరబాటుదారులంతా 'జైషే మహమ్మద్' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వారని తర్వాత తెలిసింది.ఇలా ఎప్పటికప్పుడు పాక్ ప్రభుత్వంతో పాటు ఉగ్రవాద సంస్థలు భారత్‌ను కవ్విస్తున్న ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. అలాంటప్పుడు ఇకపై భారత్‌లో ముష్కరుల దాడి కారణంగా 'ఒక్క ప్రాణం కూడా పోదు' అని ధీమాగా ఉండగలమా?రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొనప్పుడు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాతలు సరికాదు. మనకు వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందన్న మాట వాస్తవమే. కానీ.. అవి భారత రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కులు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1ఎ)) ప్రకారం ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించే హక్కు ఉంది.తన విశ్వాసాలను నిర్భయంగా మాట్లాడే హక్కు ఉంది. అది మౌఖికంగానైనా. రాత పూర్వకంగానైనా. లేదా ఇతర ఏ పద్ధతుల్లోనైనా ఆ స్వేచ్ఛను వినియోగించుకోవచ్చు. కానీ.. ఆ స్వేచ్ఛను విచక్షణా రహితంగా, ఆలోచనా రహితంగా వినియోగించుకోవడం మరో దుర్మార్గమే అవు తుంది. ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించవచ్చు.నిరసన కార్యక్రమా లు చేపట్టవచ్చు.వృత్తి లేదా వ్యాపారం ఏదైనా చేసుకోవచ్చు. ఆ చర్యలన్నీ దేశ సార్వభౌమాధికారానికి, దేశ సమగ్రతకు భంగం కలిగించకూడదు. ప్రజాశాంతికి, నైతికతకు విరుద్ధంగా ఉండకూడదు. మతం, జాతిపరమైన వైషమ్యా లను పెంచకూడదు. భావవ్యక్తీకరణ హక్కు ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి, సమాజంపై ప్రభావాన్ని చూపడానికి సహాయపడతాయి. స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వాడుకోవాలి.పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక 'ఎక్స్' అకౌంట్‌ను భారత్ నిషేధించింది. అలాగే పలువురు పాకిస్థాన్ జర్నలిస్టులు, ఆదేశ రక్షణశాఖ 'ఎక్స్' ఖాతాలనూ బ్లాక్ చేసింది. ఇదే క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన 16 యూ ట్యూబ్ చానళ్లతో పాటు ఆ దేశ ఓటీటీలను సైతం నిషేధించింది. నిషేధిత చానెల్ జాబితాలో మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్‌కు చెందిన యూట్యూబ్ చానల్ కూడా ఉంది. కశ్మీర్‌పై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న కారణంతోనే భారత్ ఇలాంటి చర్యలు చేపడుతున్నది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2021లోని నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నది. అయితే.. ఇటీవల కేంద్రం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ నుంచి వచ్చే కథనాలను ఆ వెబ్‌సైట్ నుంచి తొలగించాలనే ఆదేశాలు న్నాయి. నిషేధిత వెబ్‌సైట్ల జాబితాలో 'ది వై ర్' వంటి వెబ్‌సైట్‌ను చేర్చడం న్యాయం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి డీ రాజా అభిప్రాయపడ్డారు. అలాగే ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్ తరఫు న్యాయవాది, ఫౌండర్ డైరెక్టర్ అపర్ గుప్తా సైతం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఫేక్ న్యూస్ కూడా దేశ సమగ్రతకు ప్రమాదం. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఆత్మాహుతి దాడి జరిగినట్లు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వార్తలు ప్రసారమయ్యాయి. దాడి జరిగినట్లు వార్తలు ప్రసారమవుతున్న ఏడు వీడియోలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది. చివరకు ఆ వార్తల్లో వాస్తవం లేదని, ఆ వీడియోలు ఫేక్ అని తేల్చింది. అలాగే పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు వచ్చిన వార్తలు కూడా ఫేక్ అని ప్రకటించింది.ఇలా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ నిజానిజాలను ప్రజల కు చెప్పడం ఎంతో మేలు చేస్తుంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) చాలా సమర్థంగా పనిచేస్తుదనడానికి పై విషయాలే నిదర్శనం. ప్రజలు ఫేక్ వార్తలు నమ్మొ ద్దు. వాస్తవం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారు.వీడియోలు షేర్ చేస్తున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు పీఐబీ ప్రకటనలు చదవితే మేలు. చదవడమే కాదు.. పుకార్లు లేదా ఫేక్ న్యూస్‌ను ఎదుటి వారికి తెలియజెప్పాలి. అలాగే సైనికులు కుటుంబాలకు అండగా నిలవాల్సిన సందర్భం ఇది. ముఖ్యంగా యుద్ధంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాలకు బాసటగా నిలవాలి.

# అప్పులు ఇస్తాం... ఐఎంఎఫ్ కండిషన్స్...

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు జరపడంతో, భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ పాకిస్తాన్‌పై కొత్త ఆర్థిక షరతులను విధించి, ఆ దేశ ఆర్థిక విధానాలపై తీవ్ర దృష్టి సారించింది. మొత్తం 50 షరతులతో, ఐఎంఎఫ్ కఠినమైన ఆర్థిక సంస్కరణ షరతులు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ కొత్త షరతులు, పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ పెరుగుదల, ఆర్థిక అస్థిరతల నడుమ వచ్చాయి. దీనితో ఆ దేశం ఆర్థిక సంక్షోభం మరింత లోతవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐఎంఎఫ్ ఇటీవల పాకిస్తాన్‌కు 7బిలియన్ డాలర్ల ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద 1.023 బిలియన్ డాలర్లు రెండవ విడతను విడుదల చేసింది. అయితే ఈ నిధులతో పాటు 11 కొత్త షరతులను విధించింది. దీంతో మొత్తం షరతుల సంఖ్య 50కి చేరింది. ఈ షరతులు పాకిస్తాన్ ఆర్థిక విధానాలను కఠినంగా నియంత్రించడమే కాకుండా, దేశ బడ్జెట్, పన్ను సంస్కరణలు, మరియు రక్షణ ఖర్చులపై ప్రభావం చూపుతాయి. ఎఓఈ సిబ్బంది నివేదికలో,భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఈ సంస్కరణ లక్ష్యాలను ప్రమాదంలోకి నెట్టవచ్చని హెచ్చరించింది, ఇది పాకిస్తాన్ ఆర్థిక స్థిరత్వానికి కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది.పాకిస్తాన్ 2025?26 ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌ను రూ.2.414 ట్రిలియన్లుగా నిర్ణయించింది. ఇది గత సంవత్సరం కంటే 12% (రూ.252 బిలియన్లు) అధికం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్?పాక్ ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, పాకిస్తాన్ ప్రభుత్వం రక్షణ బడ్జెట్‌ను రూ.2.5 ట్రిలియన్లకుపైగా పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది 18% పెరుగుదలను సూచిస్తుంది. ఈ రక్షణ ఖర్చుల పెరుగుదల ఎఓఈ ఆర్థిక సంస్కరణ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ఇది ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.2026 బడ్జెట్ ఆమోదం: జూన్ 2025 నాటికి, పాకిస్తాన్ పార్లమెంట్ రూ.17.6 ట్రిలియన్ల బడ్జెట్‌ను, ఎఓఈ లక్ష్యాలకు అనుగుణంగా ఆమోదించాలి. ఈ బడ్జెట్ 1.6% ఎఈ?క ప్రాథమిక బడ్జెట్ సర్ప్లస్‌ను సాధించాలి. దీనికి రూ.2 ట్రిలియన్ల అదనపు ఆదాయం అవసరం: జూన్ 2025 నాటికి, నాలుగు రాష్ట్రాలు కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలను అమలు చేయాలి. దీనికోసం రిజిస్ట్రేషన్, పన్ను వసూలు, ప్రచార కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ చర్య వ్యవసాయరంగంలో పన్ను వసూళ్లను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇది చారిత్రాత్మకంగా పన్ను ఆదాయంలో తక్కువ వాటాను కలిగి ఉంది.: ఫిబ్రవరి 15, 2026 నాటికి గ్యాస్ చార్జీలను సవరించాలి, మే 2026 నాటికి ఈ ఆర్డినెన్స్‌ను శాశ్వత చట్టంగా మార్చాలి. ఇది ఇంధన రంగంలో సబ్సిడీలను తగ్గించి, ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యుత్ సర్చార్జ్: విద్యుత్ బిల్లులపై అధిక రుణ సేవా సర్చార్జ్‌లను విధించాలి, దీనితో విద్యుత్ రంగంలో సర్క్యులర్ డెట్‌ను తగ్గించేందుకు ప్రయత్నించాలి.ఐఎంఎఫ్ మరియు ప్రపంచ బ్యాంక్ పాకిస్తాన్ యొక్క ఇంధన విధానాలను సర్క్యులర్ డెట్‌కు ప్రధాన కారణంగా గుర్తించాయి.

ఇతర సంస్కరణలు

ప్రత్యేక జోన్ రాయితీల తొలగింపు: 2035 నాటికి స్పెషల్ టెక్నాలజీ జోన్‌లు, ఇండస్ట్రియల్ పార్క్‌లకు ఇచ్చే రాయితీలను పూర్తిగా తొలగించాలి, దీనికోసం 2025 చివరి నాటికి ఒక రోడ్‌మ్యాప్ సమర్పించాలి.వాడిన కార్ల దిగుమతి: జూలై 2025 నాటికి, ఐదు సంవత్సరాలలోపు వాడిన కార్ల దిగుమతిని అనుమతించే చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పించాలి, ఇది ప్రస్తుత మూడు సంవత్సరాల పరిమితిని సడలించడం ద్వారా వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందిస్తుంది.

గవర్నెన్స్ సంస్కరణలు: ఎఓఈ గవర్నెన్స్ డయాగ్నొస్టిక్ అసెస్‌మెంట్ ఆధారంగా, అవినీతి బహిర్గతాలను గుర్తించి, సంస్కరణల కోసం ఒక గవర్నెన్స్ యాక్షన్ ప్లాన్‌ను ప్రచురించాలి. అదనంగా, 2027 తర్వాత ఆర్థిక రంగ నియంత్రణ కోసం ఒక ప్రణాళిక రూపొందించి, 2028 నుంచి సంస్థాగత వాతావరణాన్ని బలోపేతం చేయాలి.

రక్షణ ఖర్చులు, ఆర్థిక అస్థిరత

పాకిస్తాన్ ఉఆఖ కేవలం 236 బిలియన్ డాలర్లు?ల కాగా, రక్షణ రంగానికి 7 బిలియన్ డాలర్లకుపైఒ కేటాయించడం ఆర్థిక సంక్షోభాన్ని మరింత పెంచుతోంది. ఐఎంఎఫ్ నిధులు ఆర్థిక స్థిరత్వం కోసం ఉద్దేశించినప్పటికీ,వీటిని రక్షణ ఖర్చులకు మళ్లించే అవకాశం ఉందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. భారత్, ఎఓఈ బోర్డ్ సమావేశంలో ఈ నిధుల విడుదలకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా నిష్క్రియంగా ఉండటం, పాకిస్తాన్ గత రికార్డు, ఉగ్రవాదానికి నిధుల సాధ్యతపై ఆందోళనలను వ్యక్తం చేసిందిపాకిస్తాన్ వేగంగా పెరుగుతున్న జనాభా విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది, దీనితో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీల తొలగింపు, పన్ను వసూళ్ల పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజలలో అసంతృప్తిని కలిగించే అవకాశం ఉంది. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే,ఎఓఈ నిధుల విడుదల ఆగిపోవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక పతనం అంచులకు చేరుకునే ప్రమాదం ఉంది.మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది మరణించిన ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగింది. ఈ దాడుల తర్వాత, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎఓఈ నిధులు పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు పరోక్షంగా సహాయపడతాయని హెచ్చరించారు.

ఎఓఈ సిబ్బ ? భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఆర్థిక సంస్కరణలను దెబ్బతీస్తాయని, ఈ ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్తాన్ ఆర్థిక లక్ష్యాలు ప్రమాదంలో పడతాయని తన నివేదికలో పేర్కొంది.ఐఎంఎఫ్ నిధులు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, 2025 చివరి నాటికి 2.1% ఉఆఖ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడుతున్నాయి. అయితే, కొత్త షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీల తొలగింపు, పన్ను పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజల జీవన వ్యయాన్ని పెంచుతాయి. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే, ఎఓఈ నిధులు నిలిపివేయబడవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతుంది.

## నకిలీ,నిషేధిత విత్తనాల విక్రయాలు,వినియోగాన్ని అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 19** :మంచిర్యాల జిల్లాలో నకిలీ,నిషేధిత విత్తనాల రవాణా,విక్రయం, వినియోగాన్ని అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన లతో కలిసి మండల తహశిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణాధికారులు, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వ్యవసాయ రంగంలో బి.టి. పత్తి విత్తనాలతో పాటు బోల్ గార్డ్-1, 2 రకాలను చట్టబద్ధంగా ఉపయోగించడం జరుగుతుందని, బోల్గార్డ్-3 రకాన్ని నిషేధించడం జరిగిందని, వీటిని ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విత్తనంలో మానవులకు ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్) ఉత్పన్నం కావడంతే కాకుండా ప్రకృతి కాలుష్యం జరుగుతుందని, వృక్షజాలంపై ప్రభావం పడి భూసారం క్షీణించి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. విత్తన చట్టం/పర్యావరణ చట్టం 1955 సెక్షన్ 3 ప్రకారం ఈ రకమైన విత్తనాలను నిషేధించడం జరిగిందని,రైతులు నకిలీ, పర్యావరణానికి, మానవాళికి హాని కలిగించే విత్తనాలు,ఎరువులను వినియోగించకుండా మండల స్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో సాగుకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,ప్రతి షాపులో స్టాక్ నిల్వలు, ధరలతో కూడిన పట్టిక ప్రదర్శించాలని తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు.నకిలీ విత్తనాలు, ఎరువులు షాపులకు సరఫరా చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. విత్తనాలు,క్రిమి సంహారక మందులు విక్రయించినప్పుడు కొనుగోలు చేసిన వారి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని,కొనుగోలు చేసిన వారికి రశీదు జారీ చేయాలని,షాపులలో ఉన్న నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ,నిషేధిత విత్తనాలు, పి.డి.ఎస్.రైస్,నిషేధిత క్రిమిసంహారక మందులు తరలించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహన యజమాని,డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని,రైతులకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు టాస్కోఫర్స్ బృందాలు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని,నకిలీ, నిషేధిత విత్తనాల నిల్వ, పంపిణీ కేంద్రాలను గుర్తించి స్వాధీన పర్చుకోవాలని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.విత్తనాల రవాణా,ఉత్పత్తిని నియంత్రించడంలో పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతర్రాష్ట్ర,అంతర్ జిల్లా చెకోపోస్టుల వద్ద స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అనుసరించాలని తెలిపారు. ఉత్పత్తి,రవాణాను నియంత్రించగలిగితే నకిలీ విత్తనాలు అందుబాటులో ఉండవని,నకిలీ విత్తన వ్యాపారులు వాటిని కొనుగోలు చేసేలా రైతులను మభ్యపెట్టకుండా చర్యలు తీసుకోవాలని,నకిలీ విత్తన విక్రయదారుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విత్తన రవాణా ప్రక్రియను తెలుసుకోవాలని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాకు నచ్చినంత కట్ చేస్తా.. ఎవరికి చెప్తారో చెప్పుకోండి..?

### అడ్డగోలుగా దోచుకుంటున్న రైస్ మిల్లర్లు.

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైతుల వద్ద కోతలకు పెట్టింది పేరుగా నిలుస్తుంది. ఇదేంటని ప్రశ్నించిన వారిని ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ మిల్లు యాజమాన్యం రైతులను బెదిరింపులకు గురి చేస్తుందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టని వడ్లకు 42 కిలోలుగా తూకం వేయాలని చెప్పిన, 42.6 కిలోలు తూకం వేసి తీసుకొస్తేనే నేను తీసుకుంటాను అని పలు ఐకెపి సెంటర్ నిర్వాహకులకు తెలిపినట్లు సమాచారం. అయినప్పటికీ ఒక బస్తాకు 42.6 కిలోల తూకం వేసి మిల్లుకు ధాన్యం తరలించిన తర్వాత లారీ రావడం ఆలస్యమైందని, ధాన్యంలో తరుగు వచ్చిందని ఒక్కోలారికి ఐదు నుండి పది బస్తాల ధాన్యం అంటే అదనంగా దాదాపుగా రెండు క్వింటాళ్ల ధాన్యం కోత విధించారని రైతులు లబోదిబోమంటున్నారు. తరుగు పేరుట కోత విధించిన ధాన్యం బస్తాలు ఏ రైతు పేరు మీద కోత విధించాలి అని తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటివరకు ఈ మిల్లుకు దాదాపుగా 100 లారీల ధాన్యం వస్తే అందులో 200 క్వింటాళ్ల వరకు ధాన్యం కోత విధించారని రైతులు తెలిపారు. ఈ



లెక్కన ఒక క్వింటాల్కు 2320 రూపాయల చొప్పున దాదాపుగా 5 లక్షల రూపాయలు అప్పనంగా తరుగు పేరుతో శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ యాజమాన్యం దోచుకు తిన్నదని, ఇదేంటని ప్రశ్నించిన రైతులను పంట పండించిన మీరే దొంగలు అంటూ దూషించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఈ ఒక్క మిల్లుకే పరిమితం కాలేదని, ఇల్లంతకుంట మండలంలో ఉన్న మరికొన్ని మిల్లులలో కూడా పరిస్థితి ఇలాగే ఉందని రైతులంటున్నారు. ఇప్పటికే తాలు, తరుగు పేరిట రెండున్నర కిలోల దాన్యం అదనంగా తూకం వేస్తున్నారని, అయినా కూడా తూకం వేసిన తర్వాత కూడా తరుగు రావడం ఏంటని, దీనిపై తక్షణమే అధికారులు స్పందించి మిల్లు పై తగిన చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. గతంలో ట్రాక్ షీట్ పైన మార్పులు చేసిన మిల్లు యాజమాన్యాలు ప్రస్తుతం దొరికితే ఇబ్బంది అవుతుందని ట్రాక్ షీట్ కింద తమకు నచ్చినంత కోత విధిస్తూ మార్పులు చేసిన ట్రాక్ షీట్లను సెంటర్ నిర్వాహకులకు అందిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారంటే కనీసం కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించడం లేదని రైతులు వాపోతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి మిల్లులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నాను.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం.

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ కుమార్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ పోరాట యోధులు, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఎం జెండాను ఆవిష్కరించి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుంచి అంటరానితనం, కుల వివక్ష అసమానతలను సహించేవారు కాదన్నా రు. కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక స్పృహ కలిగిన మంచి నాయకుడు అన్నారు.

పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని, తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలి, బంగ్లాలు సంపాదించాలి, ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో తన భార్యకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అలాంటి వ్యక్తిని నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్, రాజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్, సిపిఎం నాయకులు రమేష్, ప్రవీణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.

## ప్రజావాణి ఫిర్యాదులు- 37.

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు.



**ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి 19 మే :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించామని తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.

ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,

ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,మొత్తం 120 దరఖాస్తుల స్వీకరణ

## ఎస్ హెచ్ జీ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్ల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -19 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 54, సిరిసిల్ల మున్సిపల్ 11, డి ఆర్ డి ఓకు 7,జిల్లా ఉపాధి కల్పన అధికారికి 6, హౌసింగ్ కు 5, ఎస్ డి సికి 4, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాధికారికి మూడు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ అండ్ ఆర్, డీసీఎస్ఓ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా వైద్యాధికారికి రెండు చొప్పున, ఆయా శాఖలకు కలిపి మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి.

ఎస్ హెచ్ జీ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్ల అందించిన కలెక్టర్ జిల్లాలోని ఐదు మహిళా సంఘాల ఎరువుల దుకాణాలకు

ఈ పాస్ మిషన్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని పలు మహిళా సంఘాల బాధ్యులకు ఇటీవల పురుగు మందులు, ఎరువుల దుకాణాల పత్రాలు అందజేయగా, సోమవారం మహాలక్ష్మి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు ( పెద్దూర్), శ్రీ ధనలక్ష్మి మండల సమాఖ్య ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు వేములవాడ, శివరామ్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు వేములవాడ మండలం బొల్లారం, విలాసాగర్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు బోయినపల్లి, వెన్నెల గ్రామ సమాఖ్య సంఘం రుద్రంగి వారికి యంత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు.

## పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో జాతీయ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోయినపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం సిపిఎం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప అభ్యున్నతవాది, మానవతా విలువలతో కూడిన ఆదర్శవాది, తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని, తన పూర్తి జీవితకాలం పేద, అట్టడుగు, దళిత, బడుగు బలహీన వర్గాల కై జీవితంను అంకితం చేసి, రాజకీయపరంగా తన వ్యక్తిగత దాంపత్య జీవితంలో పిల్లలు పుడితే పేద ప్రజలకు ఎక్కడ దూరం అవుతానో అనుకొని తన శ్రీమతిని ఒప్పించి, మనకు పిల్లలు వద్దని ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాల పిల్లలే మన పిల్లలని భావించడం గొప్ప ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని తల్లిదండ్రుల నుంచి తనకు వారసత్వం కింద వచ్చిన 100 ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి, అలాగే రాజకీయాలు అత్యున్నత విలువలు గావించిన మహోన్నత నేత, ఆ రోజుల్లో పార్లమెంటు సభ్యునిగా, ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో ప్రజల సమస్యలే ధ్యేయంగా నిరాడంబరంగా సైకిల్ మీదనే అసెంబ్లీకి, పార్లమెంట్ కు వెళ్లిన గొప్ప ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. కానీ నేటి రాజకీయాలలో డబ్బు, అధికార దర్పణం చూసుకొని ప్రజలను పిలుస్తున్న నేటి రాజకీయ వ్యవస్థలో, మరి అటువంటి వ్యక్తి ఈరోజుల్లో రాజకీయాల్లో లేకపోవడం చాలా దురదృష్టకరము. నేటి యువత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల అనుకూలంగా యువత కమ్యూనిజం వైపు అడుగులు వేయాలని సందర్భంగా పిలుపునిస్తూ మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు కార్మిక సోదరులు రాజనర్సు, పెగ్గర్ల శంకర్, పొత్తూరు నరసయ్య, అంజయ్య, జగన్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మొన్న మాటిచ్చాడు, నేడు ప్రారంభిస్తున్నాడు.

## వేములవాడ- ముంబై కి ఆర్టిసి బస్సు ప్రారంభం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ముంబైలోని తెలుగు ప్రజలతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం 20-05-2025 మంగళవారం రోజున మధ్యాహ్నం12:30 నిమిషాలకు వేములవాడ పట్టణంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన ఆవరణ నుండి వేములవాడ టు ముంబాయి వరకు టి ఎస్ ఆర్ టి సి బస్సును తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించనున్నారు.

వేములవాడ టు ముంబై నడిచే టి ఎస్ ఆర్ టి సి, ఏసి స్లీపర్ - కం- సీటర్ " లహరి" బస్సు సర్వీస్ ను మంత్రి ప్రారంభించనున్నారు.

వేములవాడ టు ముంబై బస్, వేములవాడలో బయలుదేరి రుద్రంగి, కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్, నిజామాబాద్, బోధన్, పూణే మీదుగా ముంబై( వర్లి ) చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో 21-05-2025 బుధవారం రోజున మధ్యాహ్నం ముంబై( వర్లి ) నుండి బయలుదేరుతుందని, మన బస్ - మన ప్రయాణం, వేములవాడ దేవాలయ దర్శనం కోసం ముంబై నివాసితులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని, టి ఎస్ ఆర్ టి సి అధికారులు తెలిపారు

## ప్రభుత్వ భూమిని కాపాడాలని రుద్రంగి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మరియు ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణి సందర్భంగా రుద్రంగి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రుద్రంగి బస్టాండ్ ప్రాంతంలోని సర్వేనెంబర్ 428/2/3/4 లో ఒక ఎకరం 32 గుంటల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టినారని, వాటిని తొలగించాలని గతంలో హైకోర్టు వెళ్లడం జరిగిందని, రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులు సర్వే చేసి అట్టి భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించారని, జిల్లా పంచాయతీ అధికారి అట్టి ప్రభుత్వ భూమి చుట్టూ హద్దు, కంచె లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గతంలో ఉన్న తాసిల్దార్ కు ఉత్తర్వులు ఇచ్చారని కానీ గత తాసిల్దార్ నిర్లక్ష్యం వహించి అట్టి భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రస్తుతం నూతన తాసిల్దార్ ఇట్టి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ వినతి పత్రం అందజేశామని అన్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్య తీసుకొని యెడల ఉన్నత న్యాయస్థానానికి వెళ్తామని వారు తెలిపారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.

## ఆర్మీ జవాన్ అనిల్ ను సన్మానించిన కేంద్రమంత్రి.



**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి, ఇల్లంతకుంట,( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో ఆదివారం రోజున జరిగిన బిజెపి నాయకులు శ్రీలేఖ - నవీన్ వివాహ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతన స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన అంతటి అనిల్ ఆర్మీ జవాన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాదికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో భారత సైనిక సత్తా ప్రపంచానికి తెలియజేశారు అన్నారు. ఆపరేషన్ సింధూర్ దాని లక్ష్యాలను అధిగమించి, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడంపై సైనిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం, పాకిస్తాన్ హెయిర్ బేస్ లపై పై బ్రహ్మోస్ క్షిపణుల వర్షంతో బీతిల్లిన పాకిస్తాన్ మూడు రోజుల్లోనే కాళ్లబేరానికి వచ్చింది అన్నారు. గత పది సంవత్సరాలలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగిందని, మొత్తం కేంద్ర బడ్జెట్లో 13.45 శాతం వాటాను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్, విజయవంతమైన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఉచ కోత కోసిన భారత సైన్యానికి దేశం మొత్తం ఏకమై ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయన్నారు. భారత రక్షణ రంగానికి ఊతమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మండల అధ్యక్షులు భూ మల్ల అనిల్, మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, అన్నల్దాస్ వేణు, మేకల మల్లేశం, బాల్ రెడ్డి, బత్తిని సాయ గౌడ్, పిన కాసి అనిల్, చిమ్మని కొట్టు శ్రీనివాస్, పండుగ నరేష్, వజ్జపల్లి శ్రీకాంత్, బత్తిని స్వామి, గుంటి మహేష్, కాట్నపల్లి రవీందర్, పల్లె సాయి ప్రసాద్, సామ సంతోష్, చింతలపల్లి రవీందర్ రెడ్డిలు మరియు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 19:**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (66) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో తిరంగా ర్యాలీ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 19(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:పహాల్గాం లో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకున్నందుకు ప్రతీకారంగా మనదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులకు సంఘీభావంగా

బిజేపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించటం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మన దేశం వైపు కన్నెత్తి చూస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సింధూర్ ఓ ఉదాహరణ భారతదేశ సైనిక శక్తి ఏమిటో ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కే కాదు ప్రపంచానికి చాటిచెప్పాం సామాన్య జనాలకు ఏమి జరగకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలను టార్గెట్ గా దాడులు చేయడం చూసి మిగిలిన దేశాలు ఆశ్చర్యపోతున్నాయి మనదేశ సైనికులకు ప్రతీ ఒక్కరూ అండగా నిలిచారు. సంఘీభావంగా తిరంగా ర్యాలీ నిర్వహించుకుంటున్నాం,ముష్కర మూకలు దేశంలోకి అక్రమంగా చొరబడి అమాయక ప్రజలను పొట్టనబెట్టుకున్నారు ప్రధానమంతి నరేంద్ర మోదీగారు సైనికుల్లో ధైర్యం నింపి ఆపరేషన్ సింధూర్ కు శ్రీకారం చుట్టారు సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి తిరంగా యాత్ర ప్రారంభమై కొత్త బస్టాండ్ ఐబి వరకు పెద్ద ఎత్తున పట్టణ పౌరులు పాల్గొని జాతీయ జెండాలు చేతబట్టుకొని భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ పైన ఆపరేషన్ సింధూర్ పేరుట యుద్ధం చేసి ఉగ్రవాద శిబిరాలను కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేయడం జరిగిందని మన దేశ ఆర్మీ విరోచితంగా పోరాడి విజయం సాధించిందని ఇక భవిష్యత్తులో దేశ పౌరులపై దాడి జరిగితే సహించేది లేదని ఆయన అన్నారు. ఉగ్రవాదం వ్యతిరేకంగా ప్రతి ఒక్క భారత పౌరులు పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేలి రవీందర్, ఎడ్ల రమేష్, రాష్ట్ర నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు, చంద్రశేఖర్ అసెంబ్లీ కోకన్వీనర్ మల్లేశం, సుభాష్ రెడ్డి ,సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు దోమల విజయ్ కుమార్, కసినివాసు ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్ , మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్ తేజస్విని పట్టణ మాజీ అధ్యక్షులు ద్వారకా రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ద్వారకా శివ, అజయ్ కుమార్ తులసి ప్రకాష్ రెడ్డి, నర్సింగ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ సాయి రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండల మరియు పట్టణ డివిజన్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# హాస్పటల్ భవనం పైకెక్కి యువకుడి హల్చల్

## భార్య పుట్టింటికి వెళ్లి కాపురానికి రానందున మనస్థాపం చెంది గడ్డి మందు సేవించిన యువకుడు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే19 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండల పరిధిలో గల కొత్తపల్లి గ్రామానికి చెందిన మధు, అనే యువకుడు, జోగిపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి భవనం పైకెక్కి నిన్న ఆదివారం సాయంత్రం హల్చల్ సృష్టించాడు, కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని, భార్య కాపురం చేయనట్టు పుట్టింటికి వెళ్లిందని, మనస్థాపంతో ఆదివారం సాయంత్రం, మద్యం మత్తులో తన ఇంటిలో గల, గడ్డిమందు సేవించాడని, కుటుంబీకులు వెంటనే 108 కు సమాచారం ఇవ్వడంతో, 108 వాహంలో అతన్ని, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, తనతో 108,సిబ్బంది దురుసుగా ప్రవర్తించారంటూ, వారు తనకు క్షమాపణలు చెప్పాలంటూ, హాస్పిటల్ భవనం పైకెక్కి, గడియ పెట్టుకొని, తాను హాస్పిటల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానంటూ మొండికేశాడు, ఎంతసేపు వినకపోవడంతో, వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు, పోలీసులు వచ్చి నచ్చ చెప్పడంతో కిందికి దిగి వచ్చాడు, అతన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు....



# పాల్వంచ - శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి సేవలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 19 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని చింతల( మరం ) చెరువు కట్ట, గోవర్ధనగిరి కాలనీ నందు 13వ శతాబ్దంలో ప్రతిష్ఠించబడిన శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ఆలయముకు ఒక ప్రత్యేకత ఉన్నది. మహాశివరాత్రి రోజు ఎక్కడ లేని విధంగా సాక్షాత్తు శివలింగంపై సూర్య కిరణాలు ప్రసరించబడటం ఒక విశిష్టమైన ప్రత్యేకత గా ఉన్నది. మొదట ధూప దీప నైవేద్యంతో మహోజ్వలంగా వెలుగొంది నప్పటికీ, క్రమేపి కొంతకాలానికి సరైన బాధ్యతలు ఎవరూ తీసుకోకపోవడంతో శిథిలావస్థకు. చేరుకున్నది. ఆలయ నేటి ధర్మకర్త అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్ గారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విద్యారణ్య మహాభారతి స్వామి వారి పర్యవేక్షణలో ఆత్మలింగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమై19వ తేదీ వరకు అనగా నేటితోజీర్ణోద్ధరణ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవము లు నిర్వహించబడినవి. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా ఆత్మ లింగేశ్వర స్వామిని దర్శించుకుని, ఆలయ వైభవాన్ని ఘనతను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న పూజారులచే తెలుసుకున్నారు. ఎంతో ఘన కీర్తి ఉన్న ఈ ఆలయము ఈరోజు ఒక యాదవ బిడ్డ చేత ఎన్నోవ్యయ ప్రయాసలకోర్చి ఈ కార్యక్రమం నిర్వహించబడటం చాలా గొప్ప విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లాల యాకయ్య పుట్ట ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కావేటి రమేష్, శివ యాదవ్, రాజలింగం రాజేందర్ యాదవ్ మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# శివన్నమస్మరణతో మారుమోగిన రాజన్న ఆలయం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు సోమవారం కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి, మరియు ఇతర రాష్ట్రాల నుండి భారీగా రాజన్న ఆలయానికి భక్తులు చేరుకున్నారు. సోమవారం వేకువజాము నుండి భక్తులు తమ తలనీలాలను సమర్పించి, పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సమేతంగా పవిత్ర స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా వెళ్లి శివునికి ప్రీతికరమైన కోడె మొక్కులను చెల్లించుకున్నారు. తదనంతరం స్వామి వారిని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం రోజున ఎండ వేడిమిని సైతం భక్తులు లెక్కచేయకుండా పరివార దేవతలను దర్శించుకుని, వివిధ రకాల పూజలను నిర్వహించినారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారినాయి. భక్తులకు దైవదర్శనానికి కనీసం మూడు గంటల సమయం పట్టింది. ఇదే సమయంలో క్యూ లైన్ లో ఉన్న ఒక భక్తునికి అకస్మాత్తు గా ఫిట్స్ రావడంతో గమనించిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ సతీష్ సపర్యాలు చేసి హుటాహుటి నా అతన్ని ఆసుపత్రికి తరలించడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయాలైన భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ ఆలయాలలో కూడా భక్తుల రద్దీన్ నెలకొంది. చెరువు ప్రాంగణంలో భక్తుల వాహనాలతో చెరువు ప్రాంగణం మొత్తం నిండిపోయింది. రాజన్న ఆలయం ప్రధాన ద్వారం ముందు ఇసుక వేస్తే రాలనంత భక్తుల హాజరైన రు. సోమవారం రోజున రాజన్న ఆలయానికి సుమారుగా 60 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

# బీసీల్లో అవగాహన, ఐక్యతను, చైతన్యాన్ని కలిగించుటకు త్వరలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సు.

## స్వాతంత్ర ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సంపూర్ణంగా అందేలాగా కృషి చేయుటకై బీసీ చైతన్య సదస్సుకు అఖిలపక్ష నేతలకు ఆహ్వానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బీసీ సాధికారిత సంఘం ముఖ్య నేతల సమావేశం జరిగినది. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్, బీసీ నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండా దేవయ్య మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు, బిసి సంక్షేమం కొరకు బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో, చట్టసభల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రిజర్వేషన్లను కల్పించాలని ఉద్యమాల ద్వారా, వినతి పత్రాల ద్వారా కోరుతున్నప్పటికీ, స్వాతంత్ర ఫలాలు, రాజ్యాంగ పలాలు సక్రమంగా అందడం లేదని, బడ్జెట్లో బిసి కుల వృత్తులకు సరియైన కేటాయింపులు లేక, బీసీ కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు నిధులు లేక రోజు రోజుకు బీసీ కుల చేతివృత్తులు అంతరించిపోతున్నాయని, బీసీ కులాలకు జీవనోపాధి లేక కొన్ని బిసి కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని, అందుకుగాను ముందుగా బీసీల్లో అవగాహన, ఐక్యతను, చైతన్యాన్ని పెంపొందించుటకై జూన్ మాసంలో వేములవాడలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని, ఇట్టి బీసీ చైతన్య సదస్సును రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం జరుగునని, సదస్సుకు అఖిలపక్ష నేతలను ఆహ్వానిస్తున్నామని, వారి ద్వారా బీసీ సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ల దృష్టికి తీసుకు వెళ్లే లాగా వాటి పరిష్కారం జరిగేలాగా అఖిలపక్ష నేతలను కోరనున్నట్లు రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాల ఫలితంగా, రాష్ట్రంలో కుల గణన జరిగి బీసీ జనాభా, ముస్లిం బీసీ జనాభా మొత్తం కలిపి 56.36 శాతమని తేలిందని, స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ, ఉభయ సభలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి నేరుగా రెండు బిల్లును పంపించడం జరిగిందని అందుకుగాను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేపట్టకు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను మరియు రాష్ట్ర ఉభయ సభలో రిజర్వేషన్ బిల్లులను ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అఖిలపక్ష పార్టీల నేతలకు శాసనసభ్యులకు,ఎమ్మెల్సీలకు పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా అమలు చేయాలని, చట్టసభల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, త్వరగా కేంద్ర ప్రభుత్వం కుల గణనను, సర్వే ను చేపట్టాలని, బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం బకాయిలు వెంటనే చెల్లించాలని, మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి కోటను 300 నుండి 1000 మంది విద్యార్థుల వరకు పెంచాలన్నా తదితర సమస్యలను అఖిలపక్ష నేతల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లే లాగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిలో ఉన్న బిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను మూసివేయాలి.

## ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్, రాకేష్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండల కేంద్రంలో సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ మాట్లాడుతూ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా అన్ని గ్రామాలలో ఉన్నటువంటి మద్యం దుకాణాలు ( బెల్ట్ షాపులు ) మూసివేస్తానని హామీ ఇచ్చి, పేద ప్రజల ఓట్లు దండుకొని చివరికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తిగా వస్తున్న ప్రజలను పట్టించుకోకుండా, బెల్ట్ షాపులను ఎత్తివేయకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని, బెల్ట్ షాపులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాలలో మద్యం దుకాణాలు విచ్చలవిడిగా ఉండడంతో కూలి పనులు చేసుకుంటూ, కష్టపడి సంపాదించిన డబ్బులు కుటుంబాల అవసరాల కోసం ఉపయోగించకుండా మద్యం కొరకు ఖర్చులు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, బెల్ట్ షాపులను మూసివేయాలని, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ ఏకం చేసి, గ్రామంలో మద్యం దుకాణాలు బందు చేసేంతవరకు ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజావాణి కి 104 దరఖాస్తులు



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

ఈ సందర్భంగా 104 అర్జీలు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయని తెలిపారు.

జిల్లా పాలనాధికారి అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సీఎం ప్రజావాణి, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.

ఆర్జిదారుని దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్జీకి సంబంధించిన సమస్య వివరాలను క్లుప్తంగా అర్థమయ్యేలా వారికి వివరించాలని అన్నారు.

ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, %RDO% వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## అక్రమ బదిలీల సర్కులర్ ను తక్షణమే రద్దు చేయాలి
## -ఐ.ఎన్.టి.యూ.సి నాయకుల డిమాండ్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 19:** సింగరేణిలో కార్మికుల బదిలీ కోసం ఇటీవల యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని ఐ ఎన్ టి యూ సి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు, దేవి భూమయ్య, కేంద్ర కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ లు మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కార్మికులంతా కలిసికట్టుగా కృషి చేస్తున్న ఈ సమయంలో కార్మికులను అక్రమ బదిలీలు చేసే విధంగా సర్కులర్ సింగరేణి యాజమాన్యం విడుదల చేసిందన్నారు. ఈ సర్కులర్ లో ఉన్న విధంగా బదిలీలు చేస్తే కార్మికులు మానసిక ఆందోళనకు గురై విధులు సరిగా నిర్వహించలేక బొగ్గు ఉత్పత్తి పడిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. సర్కులర్ రద్దు పై ఈనెల 12 న ఐ ఎన్ టి సి. యూ.సి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సి అండ్ ఎండిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. కార్మికుల బదిలీలపై అనేక నిబంధనలు చేరుస్తూ మోసపూరిత సర్కులర్ ను విడుదల చేయడం జరిగిందని వెంటనే ఈ సర్కులర్ ను రద్దు చేయని పక్షంలో ఐఎన్టీయూసీ కార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో మిట్ట సూర్యనారాయణ, వెంకటస్వామి, ఓదెలు, వరుణ్, సదయ్య, తిరుపతి, రమేష్, స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వం - పరిమళం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే19 ప్రజాబలం) సంగారెడ్డిజిల్లా,** హైదరాబాదులోని రవీంద్ర భారతి ప్రధాన వేదికపై, ఎంతో వైభవంగా జరిగిన, అనంత,సాహిత్య, సాంస్కృతిక, వేదిక,ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా, అందోల్ మండలం తలెల్మ గ్రామానికి చెందిన కవి, పండితులు, తెలుగు ఉపాధ్యాయులు, అయినటువంటి ఎం, సంజీవులు, రచించిన, సంజీవి శతకం, ప్రముఖ కవి, ఎం ఎల్ సి,వాగ్గేయకారులు డా, గోరేటి వెంకన్న, చేతుల మీదుగా ఆవిష్కరించబడింది, సరళ సుందరమైన భాషలో, చక్కని దార శుద్ధితో ఆలరారే, ఈ శతకం, బద్దెన కవి, సుమతీ శతకము అంతటి స్థాయిలో ఉన్నదని పలువురు వ్యక్తులు అభినందించారు, ఆవిష్కర్త గోరేటి వెంకన్న, అనంత,సాహిత్య, సాంస్కృతిక, వేదికలో, ఇటువంటి గొప్ప గొప్ప కవులు,వెలుగులోకి రావడం సంతోషంగా ఉంది అన్నారు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి, డా,నామోజు బాలచారి, కవి దంపతులను సత్కరించి అభినందించారు, శ్రీ సంజీవి కలం పేరుతో, కవిత్వం రచించే కవి, సంజీవులు, మాట్లాడుతూ, పద్యం అంటే తనకు ప్రాణపదమని, అనంత సంస్థల్లో చేరిన తర్వాత, అక్కడి పెద్దల ఆశీర్వాదంతో, తోటి కవుల ప్రోత్సాహంతో, నిరంతరం పద్య రచన చేయడం జీవితంలో భాగమైంది అన్నారు, రవీంద్ర భారతి వంటి ప్రతిష్టాత్మకమైన వేదిక పైన తన తొలి రచన, ఆవిష్కరించబడటం అదృష్టమని, తనకు ఆ భాగ్యం కలిగించిన అనంత, అధ్యక్ష కార్యదర్శులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మరి విశేషంగా అనంత వ్యవస్థాపకులు, అభినవ దాశరథి, శ్రీ దొరవేటి చే(ఆ ) కి, హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు, త్వరలో తలెల్మా, గ్రామస్తులు బంధుమిత్రులు, సహ ఉద్యోగుల సమక్షంలో, మరొక్కసారి పుస్త కావిష్కరణ, జరుపుకోగలమని వారు ప్రకటించారు.

# గుర్రపు డెక్క కాలుకు తగులుకొని వ్యక్తి మృతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే19 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పరిధిలోని చౌటకూర్ మండలం కొర్పుల్ గ్రామానికి చెందిన, నారన్నగారి వెంకట్ రెడ్డి, తండ్రి మానికిరెడ్డి, వయసు 53, సంవత్సరాలు వృత్తి, ప్రైవేట్ ఉద్యోగి, ఇతడు నిన్నటి రోజున అనగా 18,మే 2025, నాడు అందాజ 3 గంటల సమయంలో అతని బోరు మోటర్, పనిచేయందున, మంజీరా నది యొక్క ఏట్లో ఉన్న, బోరు మోటర్ ను పైకి తీయడానికి వెళ్లి, అతను ఏట్లోకి దిగిన తర్వాత ఏటిలో ఉన్న, గుర్రపు డెక్క కాలుకు తగులుకొని, నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయినాడు అని, పుల్కల్ ఎస్సై,క్రాంతికుమార్ పటేల్, తెలిపారు, ఈ విషయమై మృతుడి భార్య విజయలక్ష్మి, వయసు 40, సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు,



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**సోమవారంనాడు గాంధీభవన్‌లో నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కమీటీ ఆధ్వర్యంలొ నీలం సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించడం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయనచేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కమీటీ కోఆర్డినేటర్ నిర్మల్ కుమార్ యాదవ్ తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ కమీటీ అధికార ప్రతినిధి రాంశెట్టి నరేందర్ ,రాణ్‌దీప్ సింగ్ ,నర్సింగ్ రావ్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి/
# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 19 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన అక్కపురం రాజయ్య సింగాపూర్ గ్రామ శివారులో తనకు చెందిన భూమి సింగరేణి ఓపెన్ కాస్టులో పోయిందని,నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కామెర లక్ష్మి,మేస్త్రి కీర్తిమాల తమకు సొంత ఇంటి స్థలం ఉందని,ఇందిరమ్మ ఇండ్ల పథకంను వర్తింప చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు.హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తిప్పని సాయితేజ తనకు గల భూమి ఆక్రమణకు గురవుతుందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణం రైల్వేస్టేషన్ రడగంబాలబస్తీకి చెందిన యాదారి కవిత తమ వార్డులో అంగన్వాడీ కేంద్రం దూరంగా ఉండడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి మేఘన జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తన భూమి కోల్పోతున్నానని, బాధితుల జాబితాలో తన వివరాలు లేవని,నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో మందమర్రి మండల శివారులోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి స్వాధీన పరుచుకుని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాలభవనుల లో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్,మరియు బదిలీలు కల్పించాలి...

### హైకోర్టు తీర్పును అమలు చేయాలి..



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా బాలభవనంలో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్. బదిలీలు కల్పించాలని హై కోర్ట్ తీర్పు ఇచ్చినట్లు రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కె .వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎ.విజయ లక్ష్మీ లు తెలిపారు. రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం Tngos భవన్ నాంపల్లి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జవహర్ బాల భవన్, జిల్లా భవన్, బాల కేంద్ర సమస్యలపై సంఘం సుదీర్ఘ కాలం పోరాటం చేస్తూ వచ్చింది అన్నారు. తమ సమస్యల పరిష్కారం కాని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అన్నారు. డీఎస్సీ డైరెక్టర్,మరియు బాల భవన్ డైరెక్టర్లకు హైకోర్టు తీర్పును అమలు చేయాలని వారు కోరారు. బాలభావన హెచ్వోడి లో పన్నె దున్నర కోటాను ఇంప్లిమెంట్ చేయడం జిల్లా బాలభవనుల వారికి ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు డిప్యూటేషన్లు కల్పించాలని హైకోర్టు తీర్పులో పేర్కొన్నారని. దీనిని 4వారాలలో అమలు పరచాలని వాళ్లు వెల్లడించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన పాఠశాలకు సంబంధించిన అందరి స్కూల్ టీచర్స్ ను వెంటనే వారి వారి స్వస్థల స్కూల్ లోకి పంపించాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరశాఖ, అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ పంతులు, ప్రభాకర్ రెడ్డి, అవినాష్, అమరేందర్, రాజు, మల్లికార్జున్,బాలభవన్ శివకుమార్, ఉమాబాల, లావణ్య, ప్రసన్న, sajidha బేగం , కృష్ణ , అనురాధ, ఉమా సత్యం, శంకర్, వెంకటేశ్వర్లు , అనిల్ కుమార్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న శ్రీ శ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జి.



**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్** ఆది శ్రీనివాస్ తో కలిసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి అధ్యక్షులు శ్రీ శ్రీ మహా నాథ్ మహేంద్ర దాస్ జి ఆదివారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మహనాథ్ మహేంద్ర దాస్ జి కి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.


# ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీనో నాకు తెలియదు?

## గాంధీ భవన్ లో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**జగిత్యాలలో కలిసి పని చేయడానికి సంజయ్ ఎవరు?
సంజయ్ ఏ పార్టీనో స్పీకర్ ని అడిగితే తెలుస్తది
నేను చాలా సీనియర్ ని నాకు జగిత్యాల డెవలప్మెంట్ మీద అవగాహన ఉంది
జగిత్యాల లో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించాం
అభివృద్ధి కి నిధుల ఇస్తానని పొంగులేటి చెప్పారు
కేంద్ర ప్రభుత్వం కుల, జనగణన చేస్తామనటం హర్షించదగ్గ విషయం
బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ కేంద్రానికి లెటర్ రాసే విధంగా ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి
బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంది
కులగణన చేయడం తో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆలోచన
రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం తెలంగాణ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేసి మండలిలో, అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్ తో ప్రూట్నీ కి ఆమోదం లభించింది
లీగల్ గా ఉబ్బందులు కలగొద్దని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్
తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చితే బలహీన వర్గాల,విద్యార్థులకు,ఉద్యోగులకు 42 శాతం రెజర్వేషన్ కలుగుతుంది
ఇప్పుడు బాల్ కేంద్ర ప్రభుత్వం కోర్టు లో ఉంది
ఓ బీసీ ల రిజర్వేషన్లు కూడా రాష్ట్రాల కు అనుగుణంగా చేయాలి.

## జి ఎచ్ ఎమ్ సీ పరిధిలో వున్న కమ్యూనిటీ హాల్ ల యొక్క పర్యవేక్షణ బాధ్యతలను క్రీడల విభాగం వారికీ అప్ప చెప్పాలని మనవి. ప్రజావాణి లో కమీషనర్‌కి విన్నపం.



GHMC
Greater Hyderabad Municipal Corporation
Grievance Acknowledgement
Date : 19-05-2025
Department : Maintenance in Market /Shopping Complex
Grievance Mode : Praja Vani
Locality : Goshamahal-Goshamahal
Dear Mr/Mrs B Satish Goud,
Your Grievance regarding Maintenance in Market /Shopping Complex has been registered with Grievance ID 1905255268372 and will be shortly attended by Sri N Samrat Ashok-AC (Estates)(9989922091) .
Gist of Complaint: Request for all Community Halls maintenance to be assigned to Sports department- Reg
Thank You
INCHARGE
Please visit www.ghmc.gov.in, MYGHMC Mobile App or call 040-21111111, Dial 100 for status Updates

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** జి ఎచ్ ఎమ్ సి పరిధిలో వున్న కమ్యూనిటీ హాల్ ల యొక్క పర్యవేక్షణ సక్రమంగా లేక పోవడం వల్ల ప్రజల సొమ్ముతో నిర్మించిన వాటిని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి సొంత ఆస్తిగా వాడుకుంటున్నారు, కొన్ని కమ్యూనిటీ హాల్ లు లను వ్యాపారల కోసం అద్దెకు ఇస్తూ జి ఎచ్ ఎమ్ సి కీ రూపాయి చెలించ కుండా వ్యవహారిస్తున్న అట్టి ఆగడాలను చూస్తూ ఊరుకుంటున్నారు, ఎవరు పర్యవేక్షిస్తున్నారో తెలియడం లేదు, తమరు దయచేసి వాటి బాధ్యతలను స్థానిక సంక్షేమ సంఘమ్, సీనియర్ సిటిజన్స్, పొదుపు సంగం వారితో కూడిన కమిటీ వారికీ మైంటైనెన్స్ బాధ్యతలు అప్పచెపుతూ క్రిడల విభాగం వారు పర్యవేక్షణ చేసే విధంగా చేసినట్టు ఐతే అది ప్రజా ఉపయోగ కార్యక్రమం లు చేసే విలుకలుగుతుంది అని తెలియ చేస్తూ త్వరలోనే తమరు కమ్యూనిటీ హాల్ ల యొక్క పర్యవేక్షణ బాధ్యతలను క్రిడల విభాగం వారికీ బదిలీ చేసి కమ్యూనిటీ హాల్ లను కబ్జా లనుండి విముక్తి కల్పించగలరని మనవి చేసిన బద్దం సతీష్ గౌడ్ కన్వీనర్ మేఘ గ్రేటర్ హైదరాబాద్ డెవలప్మెంట్ ఫోరమ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. డా॥శ్రీనివాస్ వంజరి. రాధా క్రిష్ణ, చెతనే, ఇఫతేఖర్ తదితరులు పాల్గొనరు.

# టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనుల పై కలెక్టర్ సమీక్ష

## నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 19: టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పనులలో తత్సారం ఉండకూడదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు.

సోమవారం అల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల పురోగతి పై సమీక్షా సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. అసుపత్రి పనుల పురోగతి పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టరు కలెక్టరు వివరించారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని ఇంకొకరెండు నెలలో మిగిత నిర్మాణ పనులు పూర్తవుతాయని, కొన్ని చోట్ల రీ డిజైన్ వలన కొంత అదనపు నిధులు అవసరమవుతున్నాయని కాంట్రాక్టర్ కలెక్టరుకు వివరించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీశాఖ,ఎ ఎ ఐ, పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డునిర్మాణానికి ఎన్ ఓ సి జారీ, నిర్మాణం కోసం విద్యుత్ మరియు నీటి కనెక్షన్ పొందబడింది. కాలుష్య నియంత్రణ బోర్డు స్థాపనకు సమ్మతిని జారీ చేసిందని సంబంధిత అధికారులు కలెక్టరుకు వివరించారు. అదేవిధంగాఈ ఆసుపత్రిలో టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీలు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏవిధంగా అందిస్తారని కలెక్టరు అడుదగా, అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్ మెంట్, ఆపరేషన్ థియేటర్లు నిర్మించేందుకు అగ్రిమెంట్ లో ఒప్పందం జరిగిందని అదేవిధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. కొన్ని అంశాలకు అవసరమైన డిఎంఎ అనుమతుల విషయంలో కలెక్టరు సంబంధిత అధికారులతో మాట్లాడుతానని కలెక్టరు తెలిపారు. ఎప్పటివరకు ఆసుపత్రి పనులు పూర్తి చేసి అప్పగిస్తారని కలెక్టరు అడుడగా, డిసంబరు 2025 నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టరు తెలిపారు.



ఈ సమావేశంలో ఆర్ అండ్ బిఈఈ వనజ,ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ఓ ఉమాగౌరీ, అల్వాల్ తహసీల్దారు రాములు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలి: కమిషనర్ ఆర్.వి.కర్ణన్

## జిహెచ్ఎంసి వ్యాప్తంగా 179 విన్నపాలు




**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** మే 19: ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యల పై విన్నపాలను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలను వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికారులు వాటిని బాధ్యత తో పరిష్కరించాలని తెలిపారు. ఆర్థిక పరమైన అర్జీల పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకున్నది, లేనిది సంబంధిత అర్జీదారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 66 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 33, ఇంజనీరింగ్ 6, ట్యాక్స్ సెక్షన్ 5, ఎలక్ట్రిక్, ల్యాండ్ అక్విజిషన్, ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్, శానిటేషన్, హౌసింగ్, విజిలెన్స్ విభాగాలకు రెండు చొప్పున, హెల్త్, ఎస్టేట్, లేక్స్, యు.బి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు వచ్చాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 40, శేరిలింగంపల్లి జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 9, సికింద్రాబాద్ జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 3, ఖైరతాబాద్ జోన్ 30 అర్జీలు అందాయి.

ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ లు వేణు గోపాల్, పంకజ, గీతా రాధిక, నళిని పద్మావతి, రఘు ప్రసాద్, యాదగిరి రావు, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి లు గంగాధర్, వెంకన్న, ఎల్.ఏ.ఓ రాము నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, హార్టికల్చర్ అధికారి సునంద, ఎలక్ట్రిసిటీ ఈఈ మమత, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్, జలమండలి డీజీఎం సాయి రమణ, డిప్యూటీ సిఈ పనస రెడ్డి, పి వి రావు, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర రావు, జాయింట్ కమీషనర్ రెవెన్యూ మహేష్ కులకర్ణి, అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్ వెటర్నరీ పర్యవేక్షకులు శైలజ, మెయింటెనెన్స్ ఏ ఈ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయం రోడ్డులను సరిచేయాలి.

## నిర్మాణ వ్యర్థాల తొలగింపు చేపట్టాలి. భూగర్భ జలాలు మెరుగుకై రోడ్డులపై ఇంకుడు గుంతలు కట్టాలి. పందెం వాగుపై ఎస్.టి.పి.ని ఏర్పాటు చేయాలి. అల్కాపూర్ రోడ్డును పుప్పాలగూడ బి.ఆర్.సీ వరకు కొనసాగించాలి. ఆస్తుల రిజిస్ట్రేషన్ విధానంలో సమ న్యాయం పాటించాలి.

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 19 మే 2025**మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున అల్కాపూర్ టౌన్షిప్ స్వామి వివేకానంద పార్క్ దగ్గర నుంచి స్కాలర్ స్కూల్ మరియు పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను లేవనెత్తారు. స్కాలర్ స్కూల్ ప్రాంత రోడ్డు మొత్తం గుంతల మయంగా అద్వానంగా



తయారైన కారణంగా కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి లో నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి టోల్ ఫ్రీ నెంబరు రూపొందించి దాని ద్వారా రవాణా ఖర్చులు మొదలగునవి వసూలు చేసి పద్ధతి ప్రకారం నడుచు కుంటున్నారని తెలియ జేసి అదే విధంగా మణికొండ మున్సిపాలిటీ కూడా నిర్మాణ వ్యర్థాల తొలగింపు చేపట్టొచ్చు కదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ? ఒకపక్క వేసవి కావడంతో నీటి కొరకు ఇబ్బంది పడుతుంటే కొంతమంది బాధ్యతారహితంగా కార్లను ఆటోలను మంచి నీటితో కడుగు తున్నారనీ వాపోయారు. నీటి సంరక్షణ కోసం రోడ్లపై ఇంకుడు గుంతలు నిర్మిస్తే కొంతలో కొంతమేరైనా భూగర్భ జలాలు మెరుగు పడతాయని స్థానికులు కోరుతున్నారు. గతంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు నిర్మించిన ఇంకుడు గుంతలు పూర్తిగా కనుమరుగై పోయాయనీ స్థానిక మున్సిపాలి అధికారులు చొరవ తీసుకొని భూగర్భ జలాల పరిరక్షణ కొరకు రోడ్లపై ఇంకుడు గుంతలు నిర్మించే పద్ధతి ని చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పందెం వాగు ద్వారా ప్రవహిస్తున్న మురుగునీరు నిక్లాంపూర్ చెరువులో చేరకుండా మురుగునీరు మూసి వరకు ప్రవహించడానికి ఒక ప్రత్యేక ఛానల్ ఏర్పాటు చేయడం మరియు ఒక ఎస్.టి.పి.ని ఏర్పాటు చేసి మురుగు నీరు శుద్ధి నిర్వహణ చేపట్టాలని స్థానికులు బలంగా కోరుతున్నారు. అల్కాపూర్ టౌన్షిప్ నుంచి నార్సింగి మిలిటరీ రోడ్డును మరియు పుప్పాలగూడ కలిపే 100 ఫీట్ రోడ్లను మున్సిపాలిటీ చొరవ తీసుకోకపోవడం పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్రక్క ప్రభుత్వాలు డిజిటల్ ఇండియా డిజిటల్ చెల్లింపులు మొదలగునవి విస్తృతంగా ప్రచారం చేస్తూ రెండో ప్రక్క నగదు రూపంలో కాకుండా చెక్ పేమెంట్ ద్వారా చెల్లించి ఒకే రకమైన మరియు ఒకే ప్రాంతాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఎక్కువ శాతం టాక్సువేయడం అన్నది, ప్రజల నిజాయితీని బొంద పెట్టడమే అని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాలాల కిరణ్ రాజేంద్ర ప్రసాద, షేక్ ఆరిఫ్, సుమ నళిని, చెరుకూరి బాలాజీ, ఆరిఫ్ మహమ్మద్, రమణమూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.



## వడదెబ్బ కారణంగా మరణించినవారి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం రూ.4 లక్షలు జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**అదిలాబాద్ జిల్లా సోమవారంప్రజాబలం ప్రతినిధి:**అర్హత నిబంధనలు:

1. వడదెబ్బ కారణంగా మరణం జరిగిందని అధికారికంగా నిర్ధారణ కావాలి
   - దీనికి డాక్టర్, %వీ=ా%, మరియు పోలీస్ అధికారి లలిఖిత నివేదిక అవసరం.
2. జిల్లా కలెక్టర్‌కు కింది డాక్యుమెంట్లు ఇవ్వాలి
   - నివేదిక
   - మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు కాపీ
   - మౌసమ్ విభాగం ఉష్ణోగ్రత వివరాలు (%×వీణ% డేటా)
   - కుటుంబ వివరాలు
   - మరణ ధృవీకరణ పత్రం
3. రైతు బీమా ఉన్నవారు – ఒకే సమయంలో రైతు బీమా లేదా వడదెబ్బ సహాయం ఏది ఎక్కువ ఉంటే అది మాత్రమే తీసుకోవాలి..

# హక్కుల పోరాటంలో ముందున్న మంతెన స్వామి – జిల్లా కన్వీనర్‌గా నియామకం

**మాదిగ హక్కుల దండోరా: జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి**

**మాదిగ హక్కుల దండోరా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి మాదిగ నియామకం**



**జగిత్యాల, మే 19 ప్రజాబలం ప్రతినిధి:** మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మాదిగల సంక్షేమం, హక్కుల సాధన లక్ష్యంగా జరుగుతున్న ఉద్యమాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా జిల్లా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా ఎండపల్లి మండలం రాజరాంపల్లె గ్రామానికి చెందిన మంతెన స్వామి మాదిగ గారిని నియమించడమైనట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ గారు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మాదిగ హక్కుల దండోరా" ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోనుండి రాష్ట్ర స్థాయికి విస్తరించి, మాదిగల హక్కుల సాధనలో సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని కోసం ప్రతీ జిల్లాలో, మండలాల్లో, నియోజకవర్గాల్లో సమర్థవంతమైన నాయకత్వం ఉండాలని, అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి మాదిగ గారిని నియమించామని" తెలిపారు.

**మంతెన స్వామి మాదిగకు శుభాకాంక్షలు**

నూతనంగా నియమితులైన మంతెన స్వామి మాదిగ గారికి రాష్ట్ర కమిటీ తరఫున శు భాకాంక్షలు తెలిపారు. గతంలో ఆయన మాదిగ సంఘాల మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకొని, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలతో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఉద్యమ నిబద్ధత, జాతి పట్ల ఉన్న కట్టుబాటు, సుదీర్ఘ అనుభవం నేపథ్యంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలియజేశారు.

**కమిటీల పునర్నిర్మాణంపై దృష్టి**

జగిత్యాల జిల్లాలో మాదిగ హక్కుల దండోరా కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, నియోజకవర్గ స్థాయిలో కమిటీలను వేగంగా ఏర్పాటు చేయడం, మండల కమిటీలను క్రియాశీలంగా మలచడం ముఖ్యలక్ష్యంగా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. త్వరితగతిన అన్ని మండలాల నుంచి చురుకైన నాయకులను ఎంపిక చేసి కమిటీలను ప్రకటించాలని సూచించారు.

**ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని పిలుపు**

నూతన కన్వీనర్ మంతెన స్వామి మాదిగ గారు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే అన్ని ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని, స్థానిక మాదిగ ప్రజల సమస్యలు వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలకు న్యాయమైన వాటా, ప్రాధాన్యం లభించేందుకు జరుగుతున్న శబ్దధ్వని ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నూతన కన్వీనర్‌పైనే ఉంటుందని తెలిపారు.

**మాదిగ హక్కుల సాధనలో సంఘటిత కృషికి పిలుపు**

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపునిస్తూ, మాదిగల సమస్యలను పరిష్కరించాలంటే అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి ఒకటైన శక్తిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. మంతెన స్వామి మాదిగ గారికి జిల్లా స్థాయి కార్యకలాపాల్లో సహకరించాల్సిందిగా అన్ని మండల కమిటీలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తేనే ఉద్యమ విజయవంతమవుతుందని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఆర్టీఐ చట్టం కొందరికే చుట్టం

## మెట్టుకాడి శ్రీనివాసులు జాతీయ అధ్యక్షులు జాతీయ బిసి సంఘటన్ సమితి

### 6 పోస్టులలో ఇద్దరు రెడ్లకే అందలం

### బిసి లకు సామాజిక న్యాయం ఏది



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నియమించిన అత్యున్నతమైన రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్టీఐ) చీఫ్ కమిషనర్, కమిషనర్ల నియామకం పూర్తిగా నియమ నిబంధనలు పాటించలేదు. రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేసింది. ఇప్పటి వరకు ఐదుగురిని ఎంపిక చేసింది. వారిలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. మిగతా ముగ్గురిలో ఒకరు ముస్లిం, ఇంకొకరు ఏ సామాజిక వర్గానికి చెందిన వారో తెలియ పర్చలేదు. సమాచార హక్కు చట్టం అనేది పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో కూడుకుని ఉండాలి. కానీ సీఎం రేవంత్ రెడ్డి కొలువు తీరాక వాటిని అన్నింటిని పక్కన పెట్టారు. తనకు తోచిన వారికి, ఆరోపణలు ఉన్న వారికి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారికి అందలం ఎక్కిస్తూ ప్రధాన పోస్టులలో నియమిస్తూ వస్తున్నారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, నామినేటెడ్ పోస్టులలో అతి తక్కువ జనాభా కలిగిన రెడ్డి సామాజిక వర్గానికి ప్రయారిటీ ఇస్తూ వచ్చారు.

ఇక తాజాగా నియమించిన ఆర్టీఐ కమిషనర్లలో చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లుగా అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావు, పర్వీన్, దేశాల భూపాల్ లను నియమించింది. వీరిని ఆఘ మేఘాల మీద ప్రకటించడం, ఆపై ప్రమాణ స్వీకారం చేయించారు సీఎం రేవంత్ రెడ్డి. అయోధ్య రెడ్డి కమిషనర్ గా నియమించక ముందు సీఎం కు ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ)గా పని చేశారు. ఆయన గతంలో జర్నలిస్ట్ గా ఉన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో పూర్తి స్థాయిలో నాయకుడిగా పని చేశారు. ఆపై సీఎంకు కావాల్సిన వ్యక్తిగా ముద్ర పడ్డారు. తను రాజకీయ పరంగా ఉన్నత పదవిని ఆశించారు. ఆయనకు మీడియా కోటాలో ఇచ్చినట్లు సర్కార్ పేర్కొంది. అయితే సమాచార కమిషనర్లు నియమింప బడే వారికి ఆయా రంగాలలో అనుభవంతో పాటు, నీతి, నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి. అంతే కాదు ఏ రాజకీయ పార్టీతో సంబంధం కలిగి ఉండ కూడదు. కానీ అయోధ్య రెడ్డి పూర్తి స్థాయి కాంగ్రెస్ పార్టీ నేతగా పని చేశారు. భారత రాజ్యాంగం చట్టం ప్రకారం ఆర్టీఐ కమిషనర్ల నియామకంలో పూర్తిగా పారదర్శకత పాటించాల్సి ఉంటుంది.

ఇక మరో వ్యక్తి పీవీ శ్రీనివాసరావును ఆర్టీఐ కమిషనర్ గా నియమించింది. తను జర్నలిస్ట్ గా పని చేశారు. తన స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని ఖమ్మంమెట్టు. ఇతనికి కీలకపోస్టులో ఏ ప్రాతిపదికన సర్కార్ నియమించిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఇక ఈ శ్రీనివాసరావు గతంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన మౌత్ పీస్ గా భావించే టీ న్యూస్ లో పని చేశాడు. ఒక రకంగా కార్యకర్తగా తన వాయిస్ వినిపించారు. ఆయన భాష పూర్తిగా ఆంధ్ర స్లాంఘ్ ను పోలి ఉంటుంది.

మరో ఇద్దరు కమిషనర్లలో పర్వీన్ గతంలో వక్ఫ్ బోర్డు సభ్యురాలిగా ఉన్నారు. దేశాల భూపాల్ గురించి ఎవరికీ తెలియదు. నిరంతరం ప్రజా పాలన అందిస్తున్నామని ఊదరగొడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను నియమించే సమయంలో పూర్తి వివరాలను, వారు ఎక్కడెక్కడ చదువుకున్నారు. వారికి ఉన్న అనుభవం, అర్హతలు, ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారనే దానిపై వివరాలు స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది. ఇది చట్టంలో ఉంది కూడా. రాజకీయ నేపథ్యం, తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఆర్టీఐ కమిషనర్లుగా నియమించడం పూర్తిగా చట్ట విరుద్ధం.

ఇదిలా ఉండగా అనర్హులను ప్రభుత్వం సిఫారసు చేసిందంటూ పెద్ద ఎత్తున రాష్ట్ర గవర్నర్ కార్యాలయానికి ఫిర్యాదులు కూడా అందాయి. ఆ తర్వాత కొందరు ఆర్టీఐ యాక్టివిస్టులు సైతం అభ్యంతరం తెలిపారు. అయినా వీటిని పక్కన పెట్టారు సీఎం. తనకు కావాల్సిన వారికి పదవులను కట్టబెట్టారు. ఇక పదవుల ఎంపిక విషయానికి వస్తే సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం సెక్షన్ (5) లో పొందు పర్చిన విధంగా సైన్స్, టెక్నాలజీ, సాహిత్యం, కళలు, జర్నలిజం, మీడియా, డిజిటల్ మీడియా, సామాజిక సేవ, ప్రజా సేవకులు, జర్నలిజం, పరిపాలన, తదితర రంగాలలో అపారమైన అనుభవం కలిగి ఉండాలి.

ఇదే చట్టంలోని సెక్షన్ 12(6) ప్రకారం సమాచార కమిషనర్లుగా ఎంపికయ్యే అయ్యే వారు ఎలాంటి లాభదాయక పోస్టులలో ఉండరాదు. ఎంపికకు ముందు అయోధ్య రెడ్డి సీపీఆర్ఓగా ఉన్నారు. ప్రభుత్వం తరపున ఆయనకు జీతం , సౌకర్యాలు అందుకున్నారు. ఇక పీవీ శ్రీనివాసరావు గురించి ఎంత చెప్పినా తక్కువే.

**ఆర్టీఐ కమిషనర్ల నియామకంపై సీజేఐ విచారణకు ఆదేశించాలి**

సమాజానికి పూర్తిగా జవాబుదారీగా ఉండాల్సిన సమాచార హక్కు కమిషనర్ల ఎంపిక వ్యవహారం పూర్తిగా రాజకీయ పునరావాసానికి కేరాఫ్ గా మారి పోయింది. తాజాగా నియమించిన ఐదుగురు చీఫ్ కమిషనర్, కమిషనర్ల ఎంపికకు సంబంధించి భారతదేశ సర్వోన్నత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ విచారణకు ఆదేశించాలి. గవర్నర్ మరోసారి వీరి నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు , అర్హతలు, స్థానికతను బహిర్గతం చేయాలి. పూర్తిగా జనాభా ప్రాతిపదికన బహుజనులకు ప్రయారిటీ ఇవ్వాలి. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలి. సీజేఐ ఆధ్వర్యంలో సమాచార కమిషనర్లను నియమించాలి. అప్పుడే ఆర్టీఐ చట్టానికి న్యాయం చేకూరుతుంది. ప్రజలకు మేలు జరుగుతుంది.

# గుల్జార్ హౌస్ లో 17 మంది మృతి చెందటం బాధాకరం జగ్గారెడ్డి




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను అలెర్ట్ చేశారు

సీఎం అక్కడికి వెళ్తే అధికారులు డిస్ట్రబ్ అవుతారని ఆలోచన సీఎం చేశారు

అందుకే అధికారులు..మంత్రులను అలెర్ట్ చేసి.. సహాయక చర్యలు చేశారు సీఎం రేవంత్

ఎంత చేసినా... జరగాల్సిన ప్రాణ నష్టం జరిగిపోయింది

ప్రమాదం లో నా సన్నిహితుడి కుటుంబం కూడా ఉంది

కిషన్ రెడ్డి కూడా వచ్చాడు..బాధ్యత కదా..వచ్చాడు

కేంద్రమంత్రి...అవసరం ఐతే ప్రధాని తో మాట్లాడాలి...లేదంటే నేరుగా సీఎం కి ఫోన్ చేసి సూచనలు ఇవ్వచ్చు

కిషన్ రెడ్డి ఏం చేయాలి అనేది మానేసి...బురద జల్లే పని చేశారు

కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి.. గల్లి లీడర్ గా మాట్లాడారు..బాధ అనిపించింది

కిషన్ రెడ్డి ఆ టైప్ కాదు.. కానీ నిన్న అలా చేసి ఉండాల్సింది కాదు

నాక్కూడా ఆయనతో మంచి పరిచయం అయ్యింది

కేటీఆర్ చెప్పి పంపించి ఉంటాడు అని నాకో మిత్రుడు చెప్పారు

మోడీ చెప్తే వస్తాడు కానీ... కేటీఆర్ చెప్తే వస్తాడా అని అనుమానం వచ్చింది

17 మంది చనిపోవడం సాధారణ విషయం కాదు

సీఎం రేవంత్ కి కూడా 17 మంది బతికించాలి అనే ఉంటది

గుజరాత్ లో వంతెన కూలి 140 మంది చనిపోయారు...రాహుల్ గాంధీ ఏమన్నా అన్నాడా మోడిని

కిషన్ రెడ్డి వచ్చి బురద జల్లాడు

. కిషన్ రెడ్డి భారత్ మాత యాత్ర చేశారు..మంచి యాత్ర

.కానీ పటాకులు కాలిస్తే ఇద్దరు చనిపోయారు..

ట్యాంక్ బండ్ లో పడి చనిపోయాడు ఓ వ్యక్తి

అప్పుడు %ఎం% రేవంత్.. అయ్యే పాపం అని వదిలేశాడు కానీ

కిషన్ రెడ్డి..ఎందయ్యా ఇది అనలేదు కదా..?

సరిదిద్దల్సింది పోయి.. ఇలా విమర్శలు చేయడం ఏంది..?

సీఎం కి ఫోన్ చేసి సమస్యలు ఉంటే చెప్పాల్సింది

చర్లపల్లి రైల్వే స్టేషన్ మోడీ ఆన్ లైన్ లో ఓపెన్ చేశారు

వర్షం వస్తె రేకులు ఎగిరిపోయాయి

సీఎం రేవంత్ విమర్శ చేశాడా..?

బాధ్యతగా సీఎం వ్యవహారం చేశారు.. కానీ మీరు బాధ్యత లేకుండా వ్యవహారం చేస్తున్నారు

కిషన్ రెడ్డి తపన ఎంతసేపు...రాజకీయం చేయాలని

ఆ ఆలోచన తప్పు..

కేటీఆర్ చెప్తే కిషన్ రెడ్డి మాట్లాడారు అని ప్రచారం జరుగుతుంది

కిషన్ రెడ్డి విమర్శలు మానుకో... సర్వీస్ చేయడం నేర్చుకో

# గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గడ్డం శ్రీనివాస్ యాదవ్



**ఛార్మీనార్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ పాత బస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలోప్రమాదవ శాత్తు జరిగిన అగ్నిప్రమాదం పై హైదరాబాద్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.పోలీస్, ఫైర్ విభాగం సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు.గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి సరైన వైద్య సాయం అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు.

# .తెలుగు రాష్ట్రాలకు శక్తి తుఫాన్ ఎఫెక్ట్

హైదరాబాద్ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏపీకి శక్తి తుపాను ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్నరోజుల్లో ఇది తుపానుగా మారి తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. నేటి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. 30-50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి

# టీడీపీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు

కడప టీడీపీ మహానాడు కే ఏర్పాట్లు శనవేగంగా కొనసాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లను టీడీపీ నేతలు సమన్వయ కమిటీ పరిశీలించింది. మహానాడు ఏర్పాట్లపై మంత్రులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.సమావేశానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమా, జ్యోతుల నెహ్రూ, రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, రెడ్డెప్పగారి మాధవి, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి, శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 27, 28, 29న నిర్వహించే మహానాడుపై సమీక్ష జరిపారు. బహిరంగ సభ, ప్రతినిధుల సభ నిర్వహణపై సమీక్షించారుర. సీకేదిన్నె మండలం పబ్బాపురంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనుంది. మొదటి రెండు రోజులు ప్రతినిధుల సభ, మూడోరోజు ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com